అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 296 | 07-12-2025 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## డీకే శివకుమార్‌కు ఈవోడబ్ల్యూ నోటీసులు



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు నేషనల్ హెరాల్డ్ కేసులో మరోసారి ఉచ్చు బిగుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఆర్థిక నేరాల విభాగం (ఈవోడబ్ల్యూ) పోలీసులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. కేసులోని కొన్ని ఆర్థిక విషయాలు, లావాదేవీలపై వివరణ ఇవ్వాలని నోటీసులో కోరారు.

## సాగు విస్తీర్ణం ఆధారంగా యూరియా పంపిణీ!

వానాకాలం సాగు సమయంలో తెలంగాణలో యూరియా కోసం రైతుల ఎన్ని ఇబ్బందులు పడ్డారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. బస్తా యూరియా కోసం గంటల కొద్ది కిలోమీటర్ల మేర క్యూలైన్లలో నిల్చున్నారు. యూరియా కొరతపై ఇటు విపక్షాల నుంచే కాక ప్రజలు కూడా ప్రభుత్వం మీద తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు.




## హిల్ట్ పాలసీపై స్టేకు నిరాకరణ

హైదరాబాద్ నగరంలోని పారిశ్రామిక భూములను ఇతర అవసరాలకు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ (హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ లైఫ్‌స్టైల్ టౌన్‌షిప్) పాలసీపై మధ్యంతర ఉత్తర్వులు (స్టే) ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఇది కేవలం విధానపరమైన ప్రకటన మాత్రమేనని, ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.



వివరాలు 2లో..

రైజింగ్ సమ్మిట్ లో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాలను కళ్ళకు కట్టినట్లు చూపించే ప్రయత్నం
దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు చర్యలు
నియోజకవర్గానికి నర్సింగ్ కళాశాల
ప్రజాపాలన, ప్రజా విజయోత్సవ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
20 కోట్ల తో దేవరకొండ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
మెప్మా మహిళా సంఘాలకు 11.33 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కుల అందజేత
మా హయాంలోనే ఎస్ఎల్‌బిసి పూర్తి చేస్తామని ప్రకటన
ఇందిరమ్మ చీర కట్టుకొని సర్పంచ్ అభ్యర్థులకు ఓటేయాలని పిలుపు
పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ చేసింది ఏం లేదని ఎద్దేవా

# దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్.1గా నిలపడమే ధ్యేయం

7 లో..





అక్షరకలం ప్రతినిది, నల్గొండ

రాబోయే రోజుల్లో దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలబెడతామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా శనివారం ఆయన నల్గొండ జిల్లా, దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమానికి హాజరై సుమారు 20 కోట్ల రూపాయల వ్యయంతో దేవరకొండ మున్సిపాలిటీలో చేపట్టనున్న వివిధ అభివ ృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

## అమెరికా ప్రమాదంలో హైదరాబాద్ యువతి మృతి

2 లో..

అమెరికాలో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో తెలుగు యువతి ఉడుముల సహజా రెడ్డి ప్రాణాలు కోల్పోయింది. ఉన్నత చదువుల కోసం నాలుగేళ్ల క్రితం అమెరికా వెళ్లిన ఆమె అనుకోని విధంగా చనిపోయింది. గురువారం రాత్రి ఈ విషాదం చోటు చేసుకుంది. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం సముద్రాల ప్రాంతంలోని గుంటూరుపల్లికి చెందిన ఉడుముల జయాకర్ రెడ్డి, శైలజ భార్యాభర్తలు. జయాకర్ రెడ్డి టీసీఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు.

## తెలంగాణ భవితకు బాట గ్లోబల్ సమ్మిట్

రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్శించడమే లక్ష్యం
విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచాన్ని ఆకర్శిస్తాం
8న గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ప్రారంభోత్సవం
మీడియాకు వెల్లడించిన మంత్రుల భట్టి, శ్రీధర్ బాబు



వివరాలు 2లో..

## ఆదిలాబాద్ జిల్లాల కౌటాలలో పులి అడుగులు

గుర్తించి అటవీ అధికారులకు సమాచారం

ఆదిలాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ- మహారాష్ట్ర సరిహద్దులోని వార్దా నదిలో పులి అడుగులను స్థానికులు గుర్తించారు. మండలంలోని తాటిపల్లి గ్రామ సమీపంలోని మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా ధరూర్ గ్రామ సమీపంలోని వార్ద నదిలో పులి అడుగులను స్థానికులు గుర్తించి మహారాష్ట్ర అటవీ అధికారులకు సమాచారం అందించారు. మహారాష్ట్ర అటవీ అధికారులు పులి అడుగులను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేశారు. అడుగులు వీడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టడంతో స్పందించి కౌటాల సెక్షన్ అటవీ అధికారులు తులసీరాం, శ్రీదేవిలు వార్దా నది పరిసరాలను పరిశీలించారు. తెలంగాణ వైపు పులి అడుగులు లేనప్పటికీ ప్రజలను అప్రమత్తం చేశారు. తాటిపల్లి గ్రామంలో చాటింపు వేయించారు.రైతుల చేన్లలో వెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పులి అనవాళ్లు కనిపించినట్లయితే వెంటనే తమకు సమాచారం అందించాలని తెలిపారు.

## గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల పరిశీలన

ఏరియల్ సర్వే నిర్వహించిన సిఎం రేవంత్

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. శనివారం సాయంత్రం ఏరియల్ వ్యూ ద్వారా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించారు. రేవంత్ వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా ఉన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8,9 వ తేదీల్లో రైజింగ్ గ్లోబల్ సమిట్ జరగనుంది. తెలంగాణను ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చడంతో పాటు రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయ స్థాయిలో పెంచడమే లక్ష్యంగా ఈ సదస్సును తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది.



డిసెంబర్ 8 మధ్యాహ్నం ఒంటి గంటకు గ్లోబల్ సమ్మిట్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించనున్నారు. తొలి రోజు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలు ఉంటాయి. మొత్తం 27 సెషన్లు ఉంటాయి. డిసెంబర్ 8న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ప్రసంగాలు ఉంటాయి. మధ్యాహ్నం 2.30గంటలకు రేవంత్ ప్రసంగించనున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి పలు రంగాలపై చర్చ జరుగుతుంది. 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ రంగంపై చర్చ ఉంటుంది. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్ పై చర్చ జరుగుతుంది. సాయంత్రం 6గంటలకు సమ్మిట్ ముగుస్తుంది. డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు సమ్మిట్ ప్రారంభం అవుతుంది. సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది.



## గాంధీ నెహ్రూలపై దుష్ప్రచారం

విషప్రచారం చేసతున్న బిజెపి

మండిపడ్డ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ టార్గెగా బీజేపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ, నెహ్రూలపై విష ప్రచారం చేయాలని మొదటి నుంచి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. గాంధీపై బీజేపీ నాయకులు విషప్రచారం చేస్తుంటే బీజేపీ నేతలపై ప్రజలు తిరగబడుతున్నారని.. దీంతో గాంధీనీ కాకుండా ఇప్పుడు నెహ్రూపై విష ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజల్లోకి బ్యాంక్ సేవలు తీసుకువచ్చిందే ఇందిరాగాంధీ అని గుర్తు చేశారు. చరిత్రను రూపుమాపాలని బీజేపీ నాయకులు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. 'నెహ్రూ కుటుంబం ఎప్పుడూ కుట్రా రాజకీయాలు చేయలేదు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం కోసమే నెహ్రూ కుటుంబం పని చేసిందన్నారు. దేశ ప్రజలు స్వేచ్ఛగా ఉండాలని నెహ్రూ కుటుంబం శాంతియుత పోరాటం చేసి స్వాతంత్ర్యం తీసుకువచ్చారు. స్వాతంత్ర్యం తీసుకువచ్చింది గాంధీనే.. ఇది చరిత్ర..

# డీకే శివకుమార్‌కు ఈవోడబ్ల్యూ నోటీసులు

### నేషనల్ హెరాల్డ్ కేసులో దర్యాప్తు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు నేషనల్ హెరాల్డ్ కేసులో మరోసారి ఉచ్చు బిగుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఆర్థిక నేరాల విభాగం (ఈవోడబ్ల్యూ) పోలీసులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. కేసులోని కొన్ని ఆర్థిక విషయాలు, లావాదేవీలపై వివరణ ఇవ్వాలని నోటీసులో కోరారు. విచారణకు హాజరు కావాలని కూడా ఆదేశించినట్లు తెలుస్తోంది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలతో ఈ కేసు చాలాకాలంగా నడుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు విచారణ ఎదుర్కొన్నారు. ఇదే కేసులో భాగంగా గతంలో కూడా డీకే శివకుమార్‌ను ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలు ప్రశ్నించాయి. తాజాగా ఆర్థిక నేరాల విభాగం పోలీసులు పంపిన నోటీసులతో ఈ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. కేసు విచారణలో భాగంగా కొన్ని కీలకమైన ఆర్థిక లావాదేవీలకు సంబంధించి డీకే శివకుమార్ నుంచి సమాచారం రాబట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ నోటీసులపై శివకుమార్ ఎలా స్పందిస్తారు, విచారణకు ఎప్పుడు హాజరవుతారనేది ఆసక్తికరంగా మారింది. ఈ పరిణామం కర్ణాటక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# సాగు విస్తీర్ణం ఆధారంగా యూరియా పంపిణీ!

### కీలక నిర్ణయం దిశగా తెలంగాణ ప్రభుత్వం!

### సాగు లెక్కల కోసం ప్రత్యేక యాప్ అభివృద్ధి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

వానాకాలం సాగు సమయంలో తెలంగాణలో యూరియా కోసం రైతుల ఎన్ని ఇబ్బందులు పడ్డారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. బస్తా యూరియా కోసం గంటల కొద్దీ కిలోమీటర్ల మేర క్యూలైన్లలో నిల్చున్నారు. యూరియా కొరతపై ఇటు విపక్షాల నుంచే కాక ప్రజలు కూడా ప్రభుత్వం మీద తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. ఇక విపక్షాలు అయితే ప్రభుత్వ అసమర్థత వల్లే కేంద్రం రాష్ట్రానికి సరిపడా యూరియాను సరఫరా చేయలేదని దుమ్మెత్తిపోశాయి. ఈ క్రమంలో యాసంగి సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈసారి యూరియా కొరత లేకుండా, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు గాను తెలంగాణ వ్యవసాయ శాఖ కఠిన చర్యలు తీసుకోవడానికి రెడీ అవుతోంది. దీనిలో భాగంగా ఈ సారి నుంచి సాగు విస్తీర్ణం ప్రకరమే యూరియా పంపిణీ చేయనున్నారు. అంటే రైతులు ఎన్ని ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు అనే వివరాల ఆధారంగానే యూరియా పంపిణీ జరగబోతుంది. దీనికోసం రైతుల పట్టాదారు పాస్‌బుక్కుల నుంచి వివరాలు సేకరించి.. ఎంత యూరియా అవసరమో లెక్కలు తేల్చేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రైతులు తాము సాగు చేసే పొలం విస్తీర్ణం కంటే ఎక్కువ యూరియా తీసుకోకుండా ప్రత్యేక యాప్‌ని అభివృద్ధి చేస్తున్నారు. గత నెల నుంచి ఆధార్ లింకుతో ఈ-పాస్ యంత్రాల ద్వారా యూరియా, ఇతర మందుల అమ్మకాలు జరుగుతున్నాయి. రైతుకు ఉన్న భూమికి ఎంత యూరియా అవసరమో అంతే తీసుకునేలా చర్యలు చేపట్టారు. దీని వల్ల.. అధికారులను తప్పుదోవ పట్టించి బ్లాక్‌లో అమ్మడం కోసం.. ఎక్కువ యూరియా తీసుకుంటే దొరికిపోతారు. దీని వల్ల బ్లాక్ మార్కెట్‌ను కట్టడి చేయవచ్చని భావిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ సీజన్‌కు 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అవసరమని కేంద్రానికి లేఖ రాసింది. ఈ నెలాఖరు వరకు నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాలని కోరింది. అయితే, ఇప్పటివరకు రెండు నెలలకు సంబంధించిన యూరియా నిల్వల్లో సగం మాత్రమే రాష్ట్రానికి వచ్చిందని వ్యవసాయ శాఖ తెలిపింది. అక్టోబర్‌కు సంబంధించి 37 వేల మెట్రిక్ టన్నులు, నవంబర్ నెలకు సంబంధించిన 25 వేల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరింది. రాష్ట్రంలో అక్టోబర్ నుండి ఇప్పటివరకు 3.10 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా జరిగింది. ఇప్పటికే మండల వ్యవసాయ శాఖ అధికారులు పంటలు వేసిన రైతులు ఏమేరకు యూరియా వాడకం చేస్తారో పట్టాపాసు బుక్ వివరాలు ఇచ్చి నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు అధికారులు వివరాల ప్రకారం 6 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని అంచనా వేశారు. కేంద్రం మిగతా యూరియా కోటాను త్వరగా పంపాలని కోరుతున్నారు.

# హిల్ట్ పాలసీపై స్టేకు నిరాకరణ

### హైకోర్టులో ప్రభుత్వానికి ఊరట

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

హైదరాబాద్ నగరంలోని పారిశ్రామిక భూములను ఇతర అవసరాలకు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ (హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ లైఫ్‌స్టైల్ టౌన్‌షిప్) పాలసీపై మధ్యంతర ఉత్తర్వులు (స్టే) ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఇది కేవలం విధానపరమైన ప్రకటన మాత్రమేనని, ఇంకా ఎలాంటి చర్యలు ప్రారంభించలేదని అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్ రెడ్డి కోర్టుకు వివరించడంతో ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. హిల్ట్ పాలసీపై కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది. ప్రభుత్వం నవంబర్ 22న జారీ చేసిన జీవో 27 హెచ్‌ఎండీఏ చట్టానికి, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా ఉందని ఆరోపిస్తూ ప్రొఫెసర్ కె. పురుషోత్తంరెడ్డి, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఎ.పాల్ వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ శ్యాంకోసీ, జస్టిస్ చలపతిరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కె. వివేక్‌రెడ్డి వాదిస్తూ, పారిశ్రామిక భూములను నివాస, వాణిజ్య సముదాయాలకు కేటాయించడం నిబంధనలకు విరుద్ధమన్నారు. దీనిపై స్టే విధించకపోతే ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ఈ వాదనలను తీవ్రంగా వ్యతిరేకించారు. హైదరాబాద్‌ను "గ్రీన్ సిటీ"గా మార్చే లక్ష్యంతోనే కాలుష్య పరిశ్రమలను నగరం వెలుపలికి తరలించేందుకు ఈ పాలసీని తెచ్చామని తెలిపారు. బాలానగర్, కూకట్‌పల్లి, కాటేదాన్ ప్రాంతాల్లో కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది కేవలం విధానపరమైన నిర్ణయమని, హెచ్‌ఎండీఏ చట్టం ప్రకారమే ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, మాస్టర్ ప్లాన్‌ను సవరిస్తామని, అందుకు ఇంకా సమయం ఉందని స్పష్టం చేశారు. ఏజీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, మధ్యంతర ఉత్తర్వులకు నిరాకరిస్తూ విచారణను వాయిదా వేసింది.

# అమెరికా ప్రమాదంలో హైదరాబాద్ యువతి మృతి

### శోకసంద్రంలో కటుంబ సభ్యులు

**హైదరాబాద్,**

అమెరికాలో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో తెలుగు యువతి ఉడుముల సహాజా రెడ్డి ప్రాణాలు కోల్పోయింది. ఉన్నత చదువుల కోసం నాలుగేళ్ల క్రితం అమెరికా వెళ్లిన ఆమె అనుకోని విధంగా చనిపోయింది. గురువారం రాత్రి ఈ విషాదం చోటుచేసుకుంది. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం సముద్రాల ప్రాంతంలోని గుంటూరుపల్లికి చెందిన ఉడుముల జయాకర్ రెడ్డి, శైలజ భార్యాభర్తలు. జయాకర్ రెడ్డి టీసీఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. శైలజ బచ్చన్నపేట మండలంలో ఎస్జీటీగా పని చేశారు. జయాకర్ కుటుంబం కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కు వచ్చి సెటిల్ అయింది. జోడిమెట్లలో నివాసం ఉంటోంది. జయాకర్ దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పెద్ద కూతురు సహాజారెడ్డి 2021లో ఎంఎస్ చదవటం కోసం అమెరికాకు వెళ్లింది. అలబామా యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న 13 మంది విద్యార్థులు బర్మింగ్‌హామ్‌లోని అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఉంటున్నారు. 13 మందిలో ఉడుముల సహాజా రెడ్డి కూడా ఉంది. భారత కాలమానం ప్రకారం గురువారం రాత్రి అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మంటల్లో చిక్కుకున్న సహాజారెడ్డి అక్కడికక్కడే చనిపోయింది.

# ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తాం

### కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోకుండా నిర్లక్ష్యం

### ప్రజలను పట్టించుకోకుండా నిరంకుశంగా కెసిఆర్ పాలన

### కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు

### దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం

### పేదలకు 4.50లక్షల ఇళ్లు మంజూరు చేశాం

### దేవరకొండ సభలో సిఎం రేవంత్

**దేవరకొండ, అక్షరకలం ప్రతినిధి**



గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టులను పండబెట్టారని, ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎస్ఎల్‌బీసీను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు, నిర్లక్ష్యం చేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిందని మామ, అల్లుడు డ్యాన్సులు చేస్తున్నారు. ఎవరూ అడ్డుపడ్డా ఎస్ఎల్‌బీసీను పూర్తిచేసి తీరుతాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో రూ.23 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. పోరాటాల పౌరుషం ఉన్న గడ్డ నల్గొండ. నిజాం నిరంకుశ పాలనను ఎదురించిన జిల్లా నల్గొండ. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ఇచ్చింది. రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం. పేదల ఆకలి తీర్చినప్పుడే నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని మన ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తోంది. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. గుజరాత్ సహా దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్న బియ్యం ఇవ్వట్లేదు. యూపీఏ ప్రభుత్వ హయాములో రాష్ట్రంలో 25లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగింది. గత పదేళ్లలో ఎంతమంది పేదలకు ఇళ్లు ఇచ్చారో కేసీఆర్ చెప్పాలి. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4.50లక్షల ఇళ్లు పేదలకు మంజూరు చేశాం. లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించిందే ఇందిరమ్మ ప్రభుత్వం.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసింది. ఒకే విడతలో రూ.2లక్షల చొప్పున రూ.21వేల



కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. రుణమాఫీ పేరిట పదేళ్లపాటు రైతులను కేసీఆర్ మోసం చేశారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా కేసీఆర్ కలిసేవారు కాదు. ప్రగతి భవన్, ఫామ్‌హౌజ్‌లోకి ఎవ్వరినీ రానివ్వలేదు. కానీ, నిన్న ఇద్దరు సర్పంచ్‌లను కూర్చోబెట్టుకుని మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని చెబుతున్నారు. కేసీఆర్ ఓడిపోయాకే రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఎస్ఎల్‌బీసీ పనులు ప్రారంభించగానే సొరంగంలో దురదృష్టవశాత్తూ ప్రమాదం జరిగింది. సొరంగంలో ప్రమాదం జరిగితే భారత రాష్ట్ర సమితి నేతలు సంబరపడ్డారు. ఏదేమైనా టన్నెల్‌ను పూర్తి చేసి నీరు అందిస్తాం' అని సీఎం అన్నారు. తమ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన సాగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన రెండేళ్లు పూర్తిచేసుకుంటున్నామని పేర్కొన్నారు. నిజాంలు, రజాకార్లను తరిమికొట్టిన ప్రాంతం నల్గొండ అని చెప్పుకొచ్చారు. గడీల పాలనను ప్రజలు తరిమికొట్టారని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే ఆలోచనే చేయలేదని విమర్శించారు. పేదలందరికీ తమ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇచ్చామని స్పష్టం చేశారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. 'కేసీఆర్ హయాంలో పేదలకు దొడ్డుబియ్యం ఇచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వట్లేదు. మా హయాంలో సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తానని మాట ఇచ్చి కేసీఆర్ మోసం చేశారు. యూపీఏ హయాంలో తెలంగాణలో 25 లక్షల ఇళ్లు మంజూరు చేశారు. ఇప్పుడు తెలంగాణలో 4 లక్షలకు పైగా ఇళ్లు కడుతున్నాం. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో చెప్పాలి. కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం జరుగుతుంది. కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ ఉండదన్నారు. 24 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత మాదే. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. పేదలంటే కేసీఆర్‌కు ఇష్టం ఉండదు. రైతులను కేసీఆర్ మోసం చేశారు' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. 'మంచిరోజులు వస్తాయని కేసీఆర్ అంటున్నారు. పదేళ్ల దోపిడీ ఇంకా చాల్లేదా కేసీఆర్?. ఆయన మళ్లీ అధికారంలోకి వస్తే మనల్ని ముంచే రోజులొస్తాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బండకేసి కొట్టింది గుర్తులేదా..? అయిన.. మీ కుమారుడే మీకు పెద్ద గుదిబండ. కేటీఆర్ ఉన్నంతకాలం బీఆర్ఎస్‌ను ప్రజలు బండకేసి కొడుతూనే ఉంటారు. కేసీఆర్ ఓడిపోయాకే ప్రజలకు మంచి జరిగిందని.. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలనూ కలవలేదు. ఫామ్‌హౌస్, ప్రగతి భవన్‌కు ఎవరినీ రానివ్వలేదు. ఇప్పుడు సర్పంచ్‌లు, వార్డు మెంబర్లనూ కలుస్తున్నారు. యువతకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. భవిష్యత్‌లో మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు సభలో పాల్గొన్నారు.

# తెలంగాణ భవితకు బాట గ్లోబల్ సమ్మిట్

### రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్శించడమే లక్ష్యం

### విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచాన్ని ఆకర్శిస్తాం

### 8న గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ప్రారంభోత్సవం

### మీడియాకు వెల్లడించిన మంత్రుల భట్టి, శ్రీధర్ బాబు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్ కు సంబంధించిన సమ్మిట్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రానికి కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సమ్మిట్ ఉపయోగ పడుతుందన్నారు. గ్లోబల్ సమిట్.. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్‌కు సంబంధించింది, మా విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గ్లోబల్ సమిట్ వివరాలను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన మీడియాకు వివరించారు. డిసెంబర్ 8 మధ్యాహ్నం ఒంటిగంటకు గ్లోబల్ సమ్మిట్ ను గవర్నర్ జిష్ణ దేవ్ వర్మ ప్రారంభిస్తారని చెప్పారు. తొలి రోజు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలు ఉంటాయని చెప్పారు. మొత్తం 27 సెషన్లు ఉంటాయన్నారు. తెలంగాణ విజన్ డాక్యుమెంటరీ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తామని చెప్పారు. ఈ మేరకు శనివారం గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కలిసిన భట్టి సమ్మిట్‌కు ఆహ్వానించారు. డిసెంబర్ 8న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ప్రసంగాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 2.30గంటలకు రేవంత్ ప్రసంగిస్తారని చెప్పారు . మధ్యాహ్నం 3 గంటల నుంచి పలు రంగాలపై చర్చ జరుగుతుందని.. 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ రంగంపై చర్చ ఉంటుందని తెలిపారు. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్ పై చర్చ జరుగుతుందన్నారు. సాయంత్రం 6గంటలకు సమ్మిట్ ముగుస్తుందన్నారు డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు సమ్మిట్ మళ్లీ ప్రారంభం అవుతుందని భట్టి చెప్పారు. సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంద న్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కోరుకునే వారు ఈ సమ్మిట్ లో పాల్గొనవచ్చని చెప్పారు. ఇండిగో విమాన సమస్య ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ముఖ్యమైన వాళ్లు రావడానికి ఇబ్బంది ఉంటే వాళ్లకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో 27 సెషన్లు ఉంటాయి. వివిధ రంగాలకు చెందిన నిపుణులు, నిష్ణాతులను సమిట్‌కు ఆహ్వానించాం. ఎయిర్‌లైన్స్ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని భావిస్తున్నాం. సమిట్‌కు వివిధ దేశాల ప్రతినిధులు భారీ సంఖ్యలో వస్తారు. ముఖ్యఅతిథులకు సమస్య వస్తే ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తాం. ఇలాంటి సమిట్ గతంలో ఎప్పుడూ జరగలేదు' అని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ అజెండా ఖరారైంది. సోమ, మంగళవారాల్లో ఫ్యూచర్‌సిటీ వేదికగా ఈ సమిట్ జరగనుంది. అంగరంగ వైభవంగా అంతర్జాతీయ ఆర్థిక సదస్సు నిర్వహణకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. రెండ్రోజుల సదస్సులో వివిధ అంశాలపై 27 ప్రత్యేక సెషన్లు నిర్వహించనున్నారు. దేశ విదేశాల నుంచి ప్రముఖులు తరలిరానున్నారు. 8, 9 తేదీల్లో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలోని 'ఫ్యూచర్ సిటీ'లో 100 ఎకరాల విస్తీర్ణంలో సదస్సు నిర్వహిస్తున్నారు. దేశ, విదేశాల నుంచి దిగ్గజ పారిశ్రామికవేత్తలు, సినీ, క్రీడా ప్రముఖులు హాజరు కానుండడంతో.. అంతర్జాతీయ ప్రమాణాలతో వేదికలు సిద్ధమవుతున్నాయి. 9న సాయంత్రం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ డాక్యుమెంట్ ఆవిష్కరించనున్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్ మ్యాప్‌ను ప్రభుత్వం ప్రకటించనుంది. ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సెషన్‌లో పీవీ సింధు, అనిల్ కుంబ్లే, పుల్లెల గోపీచంద్, గగన్ నారంగ్, జ్వాలా గుత్తా పాల్గొననున్నారు. క్రియేటివ్ సెషన్‌లో రాజమౌళి, రితేష్ దేశ్‌ముఖ్, సుకుమార్, గుణీత్ మోంగా, అనుపమ చోప్రా పాల్గొంటారు.



# వెనిజులా లక్ష్యంగా అమెరికా దాడులు

## మళ్లీ ఉద్రిక్తతలు పెరిగే అవకాశాలు

**వాషింగ్టన్,**

వెనిజులా లక్ష్యంగా అమెరికా కరేబియన్ సముద్రతీర ప్రాంతంలో దాడులను కొనసాగిస్తుంది.. మాదకద్రవ్యాలు అక్రమ రవాణా చేస్తున్నదన్న నెపంతో ఒక పడవపై అమెరికా వైమానికి దాడి చేసింది. ఈ దాడిలో నలుగురు మృతి చెందారని పెంటగాన్ వెల్లడించింది.. ఉగ్రవాదసంస్థ అంతర్జాతీయ జలాల్లో డ్రగ్స్ అక్రమ రవాణా చేస్తున్న పడవపై దాడి చేశామని యూఎస్ రక్షణ శాఖ కార్యదర్శి పీట్ హెగ్సేట్ ఎక్స్‌లో తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెనిజులా గగనతలాన్ని మూసేసిన అనంతరం ఈ దాడి జరగటం గమనార్హం. ట్రంప్ ప్రభుత్వంపై వెనిజులాపై దాడుల నేపథ్యంలో అమెరికన్లు తీవ్రంగా విమర్శిస్తున్నారు. రక్షణశాఖ ఆదేశాల మేరకే ఈ దాడులు జరిగాయని యూఎస్ సదరన్ కమాండ్ ధృవీకరించింది. కాగా యూఎస్ జరుపుతున్న వరుస దాడులపై అంతర్జాతీయ సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నా అమెరికా ఖాతరు చేయడంలేదు. ఇటీవల మదురోతో ఫోన్‌లో మాట్లాడానని స్వయంగా ట్రంప్ వెల్లడించారు. అయితే ఏం మాట్లాడానో చెప్పనని మీడియా ఎదుట వాపోయారు. అనంతరం వెనిజులా తీరాలకు సమీపంలో అమెరికా భారీ సైనిక వనరులను మోహరించటం వేగవంతం చేసింది. త్వరలో మిలిటరీ దాడులు జరిగే అవకాశం ఉన్నదని పలువురు హెచ్చరిస్తున్నారు. అయితే వెనిజులా మాత్రం అమెరికా చర్యలను ఖండించింది. ధీటుగా సమాధానమిస్తున్నది. అమెరికా చర్యలు తమ పభుత్వాన్ని కూల్చివేయడానికి చేస్తున్న ప్రయత్నాలను సాగనీయమని వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో ప్రకటించారు.

# పెరుగుతున్న చలి తీవ్రత

## పడిపోతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్,**

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో క్రమంగా ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. హైదరాబాద్‌లో రాత్రి చలి పెరుగుతోంది. ఉత్తర తెలంగాణ చలిగుప్పిట్లోకి వెళుతున్నది. అటు విశాఖ మన్యంలో కూడా చలి పెరిగింది. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులతో



ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోయి చలి తీవ్రత ప్రజలకు వణుకు పుట్టిస్తుంది. ఇప్పుడే చలి తీవ్రత ఇలా ఉంటే.. రాబోయే జనవరి మాసంలో ఎలా ఉండబోతుందోనని జనం బెంబేలెత్తిపోతున్నారు. గత పక్షం రోజులుగా వాతావరణంలో భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మధ్యాహ్నం ఉష్ణోగత్రలు పెరిగిపోయి రాత్రి వేళల్లో చలి తీవ్రత కనిపిస్తుంది. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా గరిష్ఠ ఉష్ణోగ్రత 28.0 డిగ్రీల సెల్సియస్ కాగా కనిష్ఠ ఉష్ణోగ్రత 11.5గా నమోదైంది. ఆదిలాబాద్ రూరల్ పిప్పల్‌ధరిలో 11.1, తలమడుగులో 11.2, బేల మండలం చప్రాలలో 11.7, మావల మండలంలో 11.8, గాదిగూడలో కారికెలో 12.0, తాంసిలో 12.3, ఇంద్రవెల్లిలో 12.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మారుమూల గిరిజన గ్రామాలను దట్టమైన పొగమంచు కప్పేస్తుంది. ఉదయం 9గంటల వరకు బయటకు వెళ్లేందుకే ప్రజలు భయపడుతున్నారు. సాయంత్రం 5వరకే పనులను ముగించుకుని ఇళ్లలోకి వెళ్లి పోతున్నారు. రాత్రీపగలు అనే తేడా లేకుండా వెచ్చని దుస్తులను ధరిస్తున్నారు. చలి తీవ్రతకు చలి మంటలు వేసుకుంటు వెచ్చదనం పొందుతున్నారు. ఏపీలోని అల్లూరి జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. అల్లూరి జిల్లాలోని జి.మాడుగులలో 10 డిగ్రీలు, అరకులో 11 డిగ్రీలు, పాడేరులో 12 డిగ్రీలు, చింతపల్లిలో 12.5 , గూడెంకొత్తవీధి: 5.5, జి.మాడుగుల: 10డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ చెబుతోంది. ఉష్ణోగ్రతలు పడిపోతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగం కోరుతోంది.

# ఉగ్రవాదుల చెరలో భువనగిరి యువకుడు

## ఆఫ్రికాలోని మాలిలో ఘటన

**హైదరాబాద్,**

ఉపాధి కోసం ఆఫ్రికాలోని మాలి దేశానికి వెళ్లిన యాదాద్రి భువనగిరి జిల్లా యువకుడు ప్రవీణ్ ఉగ్రవాదుల చెరలో చిక్కుకున్నాడు. గత నెల 23న విధులు ముగించుకుని వస్తుండగా %జీచీ×వీ% ఉగ్రవాద సంస్థకు చెందిన దుండగులు కిడ్నాప్ చేశారు. దీంతో అతడి తల్లిదండ్రులు, గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. భారత ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.ఉపాధి కోసం జన్మనిచ్చిన తల్లిదండ్రులను, పుట్టిన ఊరును వదిలి విదేశాలకు వెళ్లిన ఓ యువకుడు ఉగ్రవాదుల చెరలో చిక్కుకున్నాడు. యాదాద్రి భువనగిరి జిల్లా బండసోమారం గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే యువకుడిని ఆఫ్రికాలో ఉగ్రవాదులు కిడ్నాప్ చేశారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర ఆందోళనను సృష్టించింది. తమ బిడ్డ ఎలా ఉన్నాడోనని తల్లి మహేశ్వరి, తండ్రి జంగయ్య తల్లడిల్లుతున్నారు.వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన నల్లమాస జంగయ్య, మహేశ్వరి దంపతుల రెండో కుమారుడు ప్రవీణ్ ఉపాధి కోసం గతేడాది నవంబరులో ఒక బోర్‌వెల్ కంపెనీ తరఫున ఆఫ్రికాలోని మాలి దేశంలోని కోబ్రి ప్రాంతానికి వెళ్లారు. ఎంత పనిలో ఉన్నా.. ప్రవీణ్ ప్రతిరోజూ ఉదయం 9 గంటల సమయంలో తప్పనిసరిగా తల్లిదండ్రులతో మాట్లాడేవాడు. అయితే గత నెల 22న చివరిసారిగా ఇంటికి కాల్ చేసిన ప్రవీణ్.. మరుసటి రోజు నుంచి ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉండడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.ప్రవీణ్ కిడ్నాప్ అయిన విషయాన్ని బోర్‌వెల్ కంపెనీ ప్రతినిధులు డిసెంబర్ 4 అతని తల్లిదండ్రులకు ఫోన్ చేసి ధ్రువీకరించారు. గత నెల 23న ప్రవీణ్ విధులు ముగించుకుని తాను ఉంటున్న గది వద్దకు వెళ్తుండగా.. జేఎన్ఐఎం (%జీచీ×వీ%) అనే ఉగ్రవాద సంస్థకు చెందిన దుండగులు అతడిని కిడ్నాప్ చేశారని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అంతకుముందు కూడా అదే ప్రాంతంలో ఆ సంస్థ కొంతమంది విదేశీయులను కిడ్నాప్ చేసినట్లు సమాచారం. ఈ ఘటన గురించి తెలుసుకున్న బండసోమారం గ్రామ ప్రజలు, ప్రవీణ్ కుటుంబ సభ్యులకు కన్నీటి పర్యంతమవుతున్నారు. అతని క్షేమం గురించి తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ప్రస్తుతం ప్రవీణ్ ఆచూకీ కోసం బోర్‌వెల్ కంపెనీ ప్రతినిధులు ఢిల్లీలోని భారత రాయబార కార్యాలయం అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ప్రవీణ్‌ను సురక్షితంగా విడిపించేందుకు భారత ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ విజ్ఞప్తి చేస్తున్నారు. విదేశీ గడ్డపై ఉగ్రవాదుల చెరలో చిక్కుకున్న తమ బిడ్డను త్వరగా స్వదేశానికి తీసుకురావాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వేడుకుంటున్నారు. మాలిలో ఉగ్రవాదం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో.. ప్రవీణ్ త్వరగా క్షేమంగా తిరిగి వస్తాడనే ఆశతో బండసోమారం గ్రామం మొత్తం ఎదురుచూస్తోంది.


# ముగిసిన పుతిన్ భారత పర్యటన

## కీలక మలుపు తిప్పిన పుతిన్ రాక

**న్యూఢిల్లీ,**



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండురోజుల భారత పర్యటన ముగిసింది. శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన విందుకు హాజరయ్యారు. విందు ముగిసిన తర్వాత అక్కడి నుంచి పుతిన్ నేరుగా విమానాశ్రయానికి చేరుకున్నారు. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ విమానాశ్రయానికి వెళ్లి వీడ్కోలు పలికారు. 'కలిసి సాగుదాం, కలిసి ఎదుగుదాం'.. అన్న నినాదంతో పుతిన్ తన భారత పర్యటనకు ముగింపు పలకడం విశేషం. గురువారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్న పుతిన్‌కు ప్రధాని మోడీ స్వయంగా ఎయిర్‌పోర్టుకు వెళ్లి స్వాగతం పలికిన విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం పుతిన్‌కు రాష్ట్రపతి ముర్ము అధికారికంగా స్వాగతం పలికారు. భారత్– రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా భారత్ – రష్యా మధ్య పలు ఒప్పందాలు ఖరారయ్యాయి. రక్షణ, ఇంధనంసహా అనేక రంగాల్లో ఇరు దేశాల సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక చర్చలు సాగాయి. ఈ పర్యటన సందర్భంగా పుతిన్‌కు ప్రధాని మోడీ వివిధ బహుమతులు అందించారు. ఇందులో రష్యన్ ఎడిషన్ భగవద్గీత, కాశ్మీరీ కుంకుమ పువ్వు, అసోం బ్లాక్ టీ, బెంగాల్ ముర్షీదాబాద్‌కు చెందిన వెండి టీ సెట్, మహారాష్ట్రలో చేతితో తయారు చేసిన వెండి గుర్రం, ఆగ్రా నుంచి తెచ్చిన మార్బుల్ చెస్ సెట్ వంటివి ఉన్నాయి. పుతిన్ పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్రమోడీ మరో కీలక ప్రకటన చేశారు.




రష్యన్లకు 30 రోజులపాటు ఉచిత ఇ టూరిస్టు, గ్రూప్ టూరిస్టు ఉచిత వీసాలను త్వరలో ప్రారంభిస్తామని మోదీ ప్రకటించారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో పుతిన్‌తో కలిసి సంయుక్తంగా జరిగిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని మోడీ వెల్లడించారు. అందువల్ల రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలతోపాటు ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలూ బలపడతాయని ఆయన ఆకాంక్షించారు. భారత పర్యటనకు వచ్చిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో శుక్రవారం జరిపిన శిఖరాగ్ర సమావేశంలో ఇరు దేశాల మధ్య మొత్తం 11 కీలక ఒప్పందాలు కుదిరాయి. ఆరోగ్యం, ఆహార భద్రత, నౌకాయానం, ఎరువులు, విద్య, భారత్ నుంచి రష్యాకు నిపుణులైన కార్మికుల వలస తదితర రంగాల్లో పరస్పర సహకారం పెంపునకు ఇవి దోహదపడ నున్నాయి. మాస్కోతో వాణిజ్య లోటును పూడ్చుకోవడంలో ఢిల్లీకి సాయపడనున్నాయి. భౌగోళిక రాజకీయాలు ఎన్నెన్నో కుదుపులకు లోనైనప్పటికీ.. భారత్–రష్యా స్నేహం ధ్రువతారలా నిరంతరం వెలుగులీనుతూనే ఉందని పుతిన్‌తో భేటీలో మోదీ వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్ యుద్ధానికి శాంతియుత మార్గాల్లో ముగింపు పలకాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. భారత్–రష్యా బిజినెస్ ఫోరమ్‌లోనూ మోదీ, పుతిన్ పాల్గొన్నారు. గత 8 దశాబ్దాల్లో ప్రపంచం ఎన్నో ఎత్తుపల్లాలను చూసింది. మానవాళి అనేక సవాళ్లు, సంక్షోభాలను ఎదుర్కొంది. వాటన్నింటినీ తట్టుకుంటూ భారత్–రష్యా మైత్రి ధ్రువతారలా నిలిచి ఉంది. పరస్పర గౌరవం, బలమైన విశ్వాసం అనే పునాదులపై ఈ బంధం నిర్మితమైంది. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై పుతిన్, నేను చర్చించారు. భారత్, రష్యా మధ్య మానవ వనరుల రాకపోకలను సులభతరం చేసేలా రెండు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు.

# విపరీతంగా పెరిగిన విమాన టికెట్ల ధరలు

## సొమ్ము చేసుకుంటున్న విమానయాన సంస్థలు

## ధరలపై గగ్గోలు పెడుతున్న ప్రయాణికులు

**న్యూఢిల్లీ,**

దేశీయ విమానయాన రంగంలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న గందరగోళం శుక్రవారం మరింత తీవ్రరూపం దాల్చింది. ఇండిగోకు చెందిన వందలాది విమాన సర్వీసుల రద్దు కావడంతో ఎదురైన పరిస్థితిని ఇతర విమానయాన సంస్థలు సొమ్ము చేసుకుంటున్నాయి. ప్రయాణికులను తీవ్రంగా దోచుకుంటున్నాయి. టికెట్ ధరలను భారీగా పెంచేశాయి. సాధారణ ధరల కంటే ఏకంగా 3 నుంచి 10 రెట్లు అధిక ధరలకు టికెట్లు విక్రయిస్తున్నాయి. దీంతో ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. అత్యవసర ప్రయాణాలు చేయాల్సిన వారికి ఇది పెనుభారంగా మారింది. ప్రధాన నగరాల మధ్య ఒక్కరోజు ప్రయాణానికి సంబంధించిన టికెట్ ధరలు ఆకాశాన్ని తాకాయి. శుక్రవారం నాటి ధరలను పరిశీలిస్తే ఢిల్లీ – బెంగళూరు విమాన టికెట్ ధర రూ. 1,02,000గా నమోదు కాగా.. చెన్నై – ఢిల్లీ మార్గంలో టికెట్ ధర రూ. 90,000కు చేరింది. అదేవిధంగా ఢిల్లీ – ముంబైకి ఒక టికెట్ ధర ఏకంగా రూ. 54,222 పలికింది. ఇతర విమానయాన సంస్థల టికెట్ల ధరలు కూడా రూ. 20 వేల నుంచి రూ. 40 వేల మధ్యలో కొనసాగుతున్నాయి. ముంబై – శ్రీనగర్ మార్గంలో సాధారణంగా రూ. 10 వేల లోపు ఉండే టికెట్ ధర, ఇప్పుడు రూ. 62,000కు పెరిగింది. రౌండ్ ట్రిప్ తీసుకుంటే దాదాపు రూ. 92 వేల వరకు ఉంటోంది.ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు ప్రయాణించాలనుకునే వారికి కూడా అధిక ధరల సెగ తగిలింది. శనివారం నాటి ప్రయాణానికి ఢిల్లీ–హైదరాబాద్ ఎయిరిండియా విమాన టికెట్ ధర రూ. 33,000కు చేరుకుంది. సాధారణ రోజుల్లో ఈ మార్గంలో టికెట్ ధర కేవలం రూ. 5,000 నుంచి రూ. 7,000 మధ్య మాత్రమే ఉంటుంది. రాబోయే రోజుల్లో కూడా పరిస్థితి మెరుగుపడే



సూచనలు కనిపించడం లేదు. డిసెంబర్ 7వ తేదీన ఢిల్లీ–చెన్నై ఎకానమీ క్లాస్‌లో కనీస టికెట్ ధర రూ. 53,000గా, ఢిల్లీ–హైదరాబాద్ కనీస ధర రూ. 25,000గా నమోదైంది. ఈ భారీ పెరుగుదల కారణంగా ప్రయాణాలు అత్యవసరం కానివారు తమ ప్రణాళికలను వాయిదా వేసుకుంటున్నారు. విమాన సర్వీసుల రద్దుపై ఇండిగో సంస్థ ప్రయాణికులకు క్షమాపణలు చెప్పింది. ఈ సంక్షోభంపై సోషల్ మీడియా వేదికగా వివరణ ఇస్తూ, "క్షమించండి... మిమ్మల్ని జాగ్రత్తగా చూసుకుంటాం" అని ప్రయాణికులకు సందేశం పంపింది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ నటుడు సోనూ సూద్ స్పందిస్తూ, విమానాశ్రయాల్లోని ఇండిగో సిబ్బంది పట్ల దయతో మెలగాలని ప్రయాణికులను కోరారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'ఖాతాలో ఒక వీడియో సందేశాన్ని పోస్ట్ చేశారు. విమానం ఆలస్యమైతే కలిగే అసహనాన్ని తాను అర్థం చేసుకోగలనని, అయితే ఆ కోపాన్ని సిబ్బందిపై చూపించడం సరికాదని సోనూ సూద్ హితవు పలికారు. "దయచేసి ఇండిగో సిబ్బంది పట్ల దయగా, వినయంగా ఉండండి. విమానాల రద్దు భారాన్ని వారు కూడా మోస్తున్నారు. వారికి మనం మద్దతుగా నిలుద్దాం" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. ఇండిగో సమస్యల వల్ల తన కుటుంబ సభ్యులు కూడా ఎయిర్‌పోర్టులో దాదాపు 8 గంటల పాటు చిక్కుకుపోయారని సోనూ సూద్ వెల్లడించారు. "అక్కడ ప్రయాణికులు సిబ్బందిపై ప్రదర్శిస్తున్న కోపం, ఆగ్రహం చూసి చాలా బాధేసింది. వారిని తిడుతున్నారు, దుర్భాషలాడుతున్నారు. ఇది చాలా తప్పు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కౌంటర్ వద్ద నిల్చున్న ఉద్యోగి విమానం రద్దుకు లేదా ఆలస్యానికి కారణం కాదని గుర్తుచేశారు. "ఆ సిబ్బంది కూడా మనలాంటి ఉద్యోగులే. వారు కూడా గంటల తరబడి తిండి, నీళ్లు లేకుండా అందరి కోపాన్ని భరిస్తున్నారు. దయచేసి ప్రశాంతంగా, చిరునవ్వుతో మాట్లాడండి. సహకరిస్తే సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయి" అని సూద్ విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో, "ఇండిగో, దయచేసి ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించండి. చాలా మంది ఇబ్బంది పడుతున్నారు" అంటూ సంస్థ యాజమాన్యాన్ని ఆయన కోరారు.

# పురుషుడిపై మహిళ అత్యాచారం

## మహారాష్ట్రలో విచిత్ర ఘటన

**పూణె,**

మహారాష్ట్రలో ఓ విచిత్ర ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ పురుషుడికి మత్తుమందు ఇచ్చి అత్యాచారానికి పాల్పడటమే కాకుండా, తనను పెళ్లి చేసుకోకుంటే రేప్ కేసు పెడతానంటూ ఓ మహిళ బెదిరించిన ఘటన పూణెలోని కోత్రుడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితురాలిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ముంధ్వా ప్రాంతానికి చెందిన 37 ఏళ్ల వ్యక్తికి, కోత్రుడ్‌కు చెందిన 38 ఏళ్ల మహిళతో పరిచయం ఏర్పడింది. తాను హైకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నానని ఆమె నమ్మబలికింది. బాధితుడిపై అతని భార్య పెట్టిన కేసులో న్యాయసహాయం చేస్తానని చెప్పి అతనికి దగ్గరైంది. ఈ క్రమంలో, అతనికి మత్తుమందు ఇచ్చి వేర్వేరు ప్రదేశాలకు తీసుకెళ్లి మూడుసార్లు అత్యాచారం చేసినట్లు బాధితుడు తన ఫిర్యాదులో ఆరోపించాడు. ఆ తర్వాత, నిందితురాలు తనను వివాహం చేసుకోవాలని బాధితుడిపై ఒత్తిడి తెచ్చింది. అతను అందుకు నిరాకరించడంతో, "నన్ను పెళ్లి చేసుకో, లేదా రూ. 2 లక్షలు ఇవ్వు. లేకపోతే నీపై అత్యాచారం కేసు పెట్టి జైలుకు పంపిస్తాను" అని బెదిరించినట్లు బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఓట్ల రాజకీయంలో కుదేలవుతున్న ఆర్థిక వ్యవస్థ !

సమాజాం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను ప్రభుత్వాలు అస్సలు పట్టించుకోవడం లేదు. ఏదైనా ఘోరం జరినప్పుడు సంతాపం తెలియచేయడం..తరవాత మర్చిపోవడం షరమామూలుగా మారింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో పాలనలో కొత్తదనం కనిపించడంలేదు. భవిష్యత్ నిర్మాణం దిశగా వారి ఆలోచనలు లేవు. అధికారం ఉందికదాని ప్రజాధానం వృధాగా ఖర్చు చేస్తున్నారు. లక్షల కోట్లు అప్పులు చేసి కుప్పలు పెడుతున్నారు. కెసిఆర్, జగన్ బాటలోనే రేవంత్, చంద్రబాబు నాయుడుల పాలన సాగుతోంది. ఉట్టి కెగరలేనమ్మ ఆకాశానికి ఎగిరిందన్న రీతిలో పాలకుల తీరు ఉంది. తెలంగాణలో స్థానిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక్కడ గ్రామాల్లో ప్రధానంగా కోతల బెడద విపరీతంగా ఉంది. గత సిఎం కెసిఆర్ కోతులు వాపస్ పోవాలె అని నినాదం ఇచ్చారు. అది అక్కడికే ఆగిపోయింది. కోతులుకూడా కెసిఆర్‌వి కోతలే అనుకున్నాయేమో గ్రామాలు వదలడం లేదు. గ్రామాలు మొదలుకుని పట్టణాల వరకు వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. మొన్నటికి మొన్న వీధి కుక్కల బారిన పడి ఓ మూగబాలుడు ఆస్పత్రి పాలయ్యాడు. వీటిని నిరోధించే కార్యక్రమం చేపట్టడం లేదు. కోతుల కారణంగా తెలంగాణ పల్లెల్లో జనజీవనం తీవ్ర ప్రభావం చూపుతోంది. పంటలు నాశనం అవుతున్నాయి. ఇళ్లన్నీ ధ్వంసం అవుతున్నాయి. ప్రజలపై పడి రక్కుతున్నాయి. దీంతో ప్రతి ఇల్లూ ఓ జైలులాగా తయారయ్యింది. ఇంటికి గేట్లు పెట్టుకుని ప్రజలు తాళాలు వేసుకుంటున్నారు. తినడానికి గతిలేని వారు కూడా ఇంటికో గేటు పెట్టుకోవడం తప్పనిసరి అయ్యింది. తాజాగా ఈ విషయాన్ని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి లోక్‌సభలో ప్రస్తావించారు. తెలంగాణతో పాటు దేశం యావత్తూ సమస్య ఉందన్నారు. దీనిపై జాతీయ విధానం తీసుకోవాలని, కోతుల నిర్మూలన చర్యలు తీసుకోవాలని కోరారు. కానీ ఆయన అధికారపార్టీ ఎంపి అయినా చెవిటివాడి ముందు శంఖం పూరించినట్లే. దీనిపై స్పందిస్తారని అనుకోవడానికి లేదు. ఎందుకంటే పార్లమెంట్ ఆవరణలోకి కుక్కతో వచ్చారని కాంగ్రెస్ ఎంపి రేణుకాచౌదరిపై అధికార పార్టీ ఎంపి జగదాంబికాపాల్ రచ్చ చేశారు. ఇలాంటివి చేయడం సులభమే కానీ..వీధి కుక్కల బెడదను తప్పించే ప్రయత్నం మాత్రం చేయరు. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత బస్సు పేరుతో వందలకోట్లు తగలేస్తున్నారు. ఉచిత బస్సు బదులు టిక్కెట్ల రేట్లు తగ్గించి, రోడ్లు వేసి, బస్ సర్వీసులను పెంచితే ప్రజలందరికీ ఉపయోగం. ఇవన్నీ ఎందుకు చర్చించాల్సి వస్తోందంటే సామాజిక సమస్యలపై ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యంగా ఉంటున్నాయి. గ్రామాల్లో కోతులు నిర్మూలించే వారికే ఓటు వేస్తామని పలు గ్రామాల్లో ప్రకటనలు చేస్తున్నారు. పోస్టర్లు అంటిస్తున్నారు. ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటు. దీనిగురించి ఆలోచించాలి. ఇదొక్కటే కాదు..ఉచితాలపై ఆలోచించాలి. సమాజాన్ని నిర్వీర్యం చేస్తున్న ఉచిత పథకాలపై ఆలోచన చేయాలి. లేకుంటే దేశం అధోగతి పాలు కాగలదు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో పోటీపడి అమలు చేసే ఉచిత పథకాల వల్ల అభివృద్ధి కుంటు పడుతుందని గుర్తించాలి. అప్పులు చేసి ఉచిత పథకాలను అమలు చేయడం మంచిది కాదని వీరు గుర్తించడం లేదు. ఉచిత బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ఇవే కాకుండా దండగమారి ఖర్చులు కూడా తగ్గించాలి. హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల ఖర్చులు కూడా వేలకోట్లల్లో ఉంటున్నాయి. రాజకీయ నాయకులు తమ పర్యటనలు, వ్యక్తిగత ఖర్చులు చూస్తే గుండె గుభేల్ మంటోంది. మాజీ సిఎం కెసిఆర్ ఐటి రిటర్న్ కూడా ప్రభుత్వ డబ్బులతోనే వెళ్లదీసారు. అసెంబ్లీకి రాకున్నా జగన్,కెసిఆర్ లక్షల్లో జీతాలు పొందుతున్నారు. నిజానికి ఇవన్నీ తగ్గించు కోవాల్సిందే. ప్రజలనుకూడా ఉచిత పథకాలతో సోమరిపోతులను తయారుచేయడం తప్ప మరోటి కాదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అభివృద్ధికి సూచిక కానేకాదు. ఈ పథకాన్ని అమలుచేయాలని మహిళలెవరూ కోరలేదు. దీనిని గొప్పగా ప్రకటించుకుని ఇన్ని వందల కోట్లు ఆర్టీసికి కట్టామని చెప్పు కోవడం సిగ్గుచేటు. అర్హులైన పేదవారి అభివృద్ధికి ప్రభుత్వాలు నిర్మాణాత్మకమైన సహాయ సహకారాలు అందించడంలో తప్పులేదు. అయితే ప్రజలను సోమరిపోతులుగా మార్చే ఉచిత పథకాలు ప్రగతిని దెబ్బతీస్తాయి. ఉచిత పథకాల వల్ల అనర్హులు సైతం వాటిని పొందడం ఎలా అని చూస్తున్నారు. తప్పుడు మార్గాలు అవలంబించి తమ పేర్లు పథకాల్లో ఉండేలా పైరవీలు చేస్తున్నారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల ఒరింగేదమి లేదు. ఆ డబ్బులను రోడ్లు బాగు చేయడానికి, బస్ టిక్కెట్ రేట్లను తగ్గించి, సర్వీసులను పెంచడానికి ఉపయోగిస్తే బాగుండేది.చార్జీ చెల్లించి ప్రయాణం చేయలేని వృద్దులు, వికలాంగులు, విద్యార్థులు, మహిళలకు ఈ సౌకర్యం కల్పిస్తే అభ్యంతరం ఉండదు. కానీ అందరినీ ఒకే గాటన కట్టి అమలు చేయడం సరికాదు. ప్రభుత్వ ఉద్యోగులైన స్త్రీలు, ఆర్థికంగా ఉన్న స్త్రీలు ఈ పథకాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనవసర ప్రయాణాలు పెరిగాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంత నష్టం కలిగినా ఫరవాలేదు, మా పార్టీ ఎన్నికల్లో గెలవాలనే దుర్నీతిని రాజకీయ పార్టీలు అనుసరించి, ఉచిత పథకాలను అమలు చేస్తున్నాయి. వృద్దాప్య పింఛన్లు, వికలాంగుల పింఛన్ల విషయంలో అనేక అవకతవకలు బయటపడు తున్నాయి. వాస్తవిక వయసును తగ్గించి, బోగస్ ఆధార కార్డులు పొంది, వృద్దాప్య పింఛన్లు పొందుతున్న కేసులు ఎన్నో ఉన్నాయి. అంగవైకల్యం లేకపోయినా, డాక్టర్లను మేనేజ్ చేసి అనేకమంది వికలాంగుల పింఛన్లు పొందుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇక రేషన్ కార్డులు, బియ్యం జనాభాను మించి అమలు అవుతున్నాయి. రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేసే బియ్యం మాఫీయాలకు ఆదాయ వనరుగా మారింది. ఎపిలో పోర్టు నుంచి టన్నులకొద్దీ బియ్యం తరలినట్లు ప్రభుత్వమే గుర్తించింది. ప్రభుత్వం కిలో బియ్యానికి 42 రూపాయలు ఖర్చు




చేస్తోంది. రేషన్ బియ్యం తినడానికి ఇష్టపడని ప్రజలు కేజీ 12 రూపాయల వంతున బయట అమ్ముకుంటున్నారు. వేల కోట్ల రూపాయలు ప్రజాధనం ఇలా వృథా అయిపోతోంది. ఈ విషయంలో పత్రికలు గానీ, రాజకీయ నాయకులు గానీ, ప్రభుత్వ అధికారులు గానీ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గానీ, జాతీయవాద సంస్థల నాయకులు గానీ చర్చించడం లేదు. ఎక్కడ తమ ఓట్లు పోతాయో అన్న భయం వారిని వెన్నాడుతోంది. అందుకే విపక్షంలో ఉన్నవారు సైతం ఉచిత పథకాలు మరిన్ని అమలుకు పట్టుబడుతున్నారు. ఉచిత పథకాలకు ఖర్చు చేసే ధనాన్ని మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేస్తే రాష్ట్రాలు బాగుపడతాయి. విద్య,వైద్యరంగాలకు ఖర్చు చేయాలి. రోడ్లు అభివృద్ధి చేయాలి. కొతులు, కుక్కులను తరిమేందుకు ఉపయోగించాలి. దోమల నివారణకు ఉపయోగిం చాలి. చెత్త వేయకుండా నిరోధించాలి. ఇలా దీర్ఘకాలిక ప్రయోజనాలు నెరవేరుతాయి. అప్పుడే రాష్ట్రలు స్వయంశక్తితో ముందుకు సాగుతాయి. ఇందుకోసం ప్రజలే నడుం బిగించాలి.

## జగన్ ఏనాడైనా సమస్యలు పట్టించుకున్నారా?

ఎపిలో ఎన్నిరోజులు ఉంటున్నారో చెప్పగలరా

హోంమంత్రి అనిత ఘాటు విమర్శలు

విజయనగరం

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవి పోయిన తర్వాత ఏపీలో జగన్ ఎన్ని రోజులు ఉన్నారో చెప్పాలని అన్నారు. ఆయన తమ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని సవాల్ విసిరారు. గురువారం విజయనగరంలో హోంమంత్రి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో హోంమంత్రి అనిత మాట్లాడారు. జగన్ హయాంలో ప్రజా సమస్యలను పరిష్కరించకుండా గాలికొదిలేశారని మండిపడ్డారు. ధాన్యం అమ్మిన రైతులకు 24 గంటల్లోగా డబ్బులు జమ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని చెప్పుకొచ్చారు. టిడ్కో ఇళ్లు పేదలకు అందకుండా చేసిన పాపం జగన్‌దని.. లబ్దిదారులకు టిడ్కో ఇళ్లు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదని తెలిపారు. ఆయుధాలు విడిచిపెట్టి మావోయిస్టులను లొంగిపోవాలని కోరుతున్నామని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలను అడ్డుకోలేమని... ఆపదలో ఉన్న వారిని సకాలంలో ఆదుకుంటామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## రాష్ట్రాన్ని దివాళా తీయించిన జగన్ చిలకపలుకులు

అసెంబ్లీకి వస్తే ఏం చేస్తున్నామో చర్చించే వారం

జగన్ విమర్శలపై మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర

మంగళగిరి,

దుష్ప్రచారం చేయడం జగన్‌కు ఆనవాయితీగా వస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. జగన్ హయాంలో ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. అసెంబ్లీకి వచ్చి చర్చించే ధైర్యం లేని వ్యక్తి జగన్ అన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాటు చేసి ఇప్పుడు ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధిలో ముందుకెళ్తుంటే విషం చిమ్మేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. మంగళగిరిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నకిలీ మద్యం కేసులో నిందితుడైన జోగి రమేశ్, పల్నాడు జంట హత్యల కేసులో నిందితుడైన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి లాంటి వారిని అద్భుత వ్యక్తులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. పరకామణి కేసు నిందితులను సమర్థిస్తూ భక్తుల మనోభావాలను జగన్ దెబ్బ తీస్తున్నారు. పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పించాలనే తపనతో కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. దుష్ప్రచారం చేస్తున్న జగన్‌ను ప్రజలు ఛీకొట్టి తరిమేశారు. గత ఐదేళ్లపాటు రైతులను పట్టించుకోని వైకాపాకి.. ఇప్పుడు వారి గురించి మాట్లాడే అర్హత లేదు. రైతులు తమ పంటలకు గిట్టుబాటు ధర రాక గతంలో తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు రైతు పండించిన పంట మిల్లర్లకు చేరిన 24 గంటల్లోగా నగదును వారి ఖాతాల్లో జమ చేస్తున్నాం అని కొల్లు రవీంద్ర అన్నారు.

## ఆరు కంపెనీలకు ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలు

రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం

పెట్టుబడులపై పోర్టల్ ద్వారా నిరంతర పర్యవేక్షణ

సిఐఐ సదస్సుకు ముందు తరవాత

50శాతం ప్రక్రియ మొదలు

చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం

వివరాలు వెల్లడించిన మంత్రులు భరత్, దుర్గేశ్

అమరావతి,

ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాల కింద ఆరు కంపెనీలకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. పెట్టుబడులపై పోర్టల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని నిర్ణయించారు. నిర్ణీత కాలపరిమితిలో ఎంవోయూల అమలుకు వీలుగా చర్యలు చేపట్టాలని తీర్మానించారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. అనంతరం మంత్రులు టీజీ భరత్, కందుల దుర్గేశ్ మీడియాతో మాట్లాడారు. సీఐఐ సదస్సు, అంతకుముందు ఒప్పందాల్లో 50శాతం మేర పక్రియ మొదలైనట్లు తెలిపారు. పెట్టుబడుల ద్వారా 16.13 లక్షల మందికి ఉపాధి కలగనుంది. దావోస్ ఫోరమ్‌కు ముందే వీలైనన్ని శంకుస్థాపనలు జరగాలని ఎస్ఐపీబీ నిర్ణయించింది. రూ. వెయ్యి కోట్లకు పైగా పెట్టుబడులకు డెడికేటెడ్ అధికారిని ప్రభుత్వం నియమిస్తుంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ పరిధిలో రూ.1.69 లక్షల కోట్ల పెట్టుబడుల పక్రియ మొదలైంది. అమరావతి పరిధిలో రూ.87 వేల కోట్లు, తిరుపతి పరిధిలో రూ.73 వేల కోట్ల పెట్టుబడులకు పక్రియ మొదలైంది. తాజా సమావేశాల్లో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. 45 రోజుల్లో క్షేత్రస్థాయిలో అమలయ్యేలా కార్యాచరణ రూపొందిస్తాం. రూ.13.25 లక్షల కోట్లకు సంబంధించి ఎంవోయూలు జరిగాయి. పర్యాటక రంగంలో రూ.21 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు జరిగాయి. విద్యుత్ రంగంలో రూ.4.54 లక్షల కోట్లు, ఇండస్ట్రీస్, కామర్స్‌లో రూ.2.02లక్షల కోట్లు, ఐటీ రంగంలో రూ.1.22 లక్షల కోట్లు, ఫుడ్ ప్రాసెసింగ్‌లో రూ.8,519 కోట్లు, సీఆర్‌డీఏకు సంబంధించి రూ.45 వేల కోట్లు, మారిటైమ్ బోర్డు కింద రూ.1.6 లక్షల కోట్ల మేర ఎంవోయూలు కుదిరాయి' అని మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఎనర్జీ సెక్టర్‌లో 40శాతం ఎంవోయూలు జరిగాయని మంత్రి టీజీ భరత్ వ్యాఖ్యా నించారు. పోర్టల్‌లో ఎంవోయూలు అప్‌లోడ్ చేశామని.. ఇవీ ఏ స్థాయిలో ఉన్నాయో ఎప్పటికప్పుడు తెలిసేలా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరానికి వెళ్లే లోపు వీలైనన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాలని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. జనవరి 18వ తేదీలోగా గ్రౌండ్ చేయడం ద్వారా రూ. 1000 కోట్ల పెట్టుబడి ఏపీకి వస్తే వారికి ఓ ఆఫీసర్ ప్రత్యేకంగా ఫాలోఅప్ అవుతారని చెప్పుకొచ్చారు మంత్రి టీజీ భరత్. ప్రపంచం మొత్తంలో విశాఖపట్నంలో ఏర్పాటు చేసే గూగుల్‌కు ఒక బజ్ వచ్చిందని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో తాము ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మంత్రులు, పారిశ్రామిక వేత్తలు, అధికారులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకున్నారని తెలిపారు. విశాఖపట్నం సమ్మిట్‌లో 30శాతం గ్రౌండ్ అయితే ఏపీ అద్భుతాలు సాధించినట్లేనని వివరించారు. ఈ పరిశ్రమలు అన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాల్సిందేనని చంద్రబాబు ఆదేశించారని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో కూడా భారీగా ఎంవోయూలు జరిగాయని గుర్తుచేశారు. పెద్దఎత్తున వివిధ రంగాల్లో పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లోనే కాకుండా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను ఈ 18 నెలల్లో ఇచ్చామని మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు.రూ.20,440 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని అన్నారు. 26 సంస్థలు తమ యూనిట్ల ఏర్పాటుకు అంగీకరించాయని వివరించారు. విశాఖ సమ్మిట్ ద్వారా 50వేల ఉద్యోగాలు వస్తాయని భావించామని అన్నారు. తమ ప్రభుత్వం ద్వారా ఎర్లీబర్డ్ ఇన్సెంటివ్‌లు కూడా ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. ఎంవోయూలు సరైన దిశలో అమలు చేయడానికి సీఎం, మంత్రివర్గ ఉపసంఘం, మంత్రులు ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. వీటన్నింటిని వరల్డ్ ఎకనామిక్ ఫోరంతో ప్రెజెంట్ చేయడానికి కృషి చేయాలని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. ఇన్నిపెట్టుబడులు రావడానికి కారణం తమ ప్రభుత్వానికి పెరిగిన క్రెడిబిలిటీనే కారణమని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు.

## భారత్ రూపాయి పతనం

విదేశాల నుంచి ఎన్నారైల డబ్బు బదిలీలు

న్యూఢిల్లీ,

రూపాయి ధర పడిపోవడంతో గల్ఫ్ నుంచి ఎన్నారైలు స్వదేశానికి భారీగా డబ్బులు పంపిస్తున్నారు. ఒక దిర్హామ్‌తో పోలిస్తే భారత కరెన్సీ విలువ ప్రస్తుతం 24.5 రూపాయలుగా ఉంది. కొన్ని రోజులుగా అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి పతనం కొనసాగుతోన్న నేపథ్యంలో దిర్హామ్‌లను మార్చుకున్నప్పుడు తమకు సాధారణం కంటే ఎక్కువ ఇండియన్ కరెన్సీ లభిస్తుందని యూఏఈలో నివసిస్తోన్న భారతీయులు చెబుతున్నారని ఓ మీడియా కథనం పేర్కొంది. దీంతో అక్కడ పనిచేస్తున్న భారతీయులు తమ దేశంలో ఉన్న కుటుంబాలకు డబ్బులు బదలాయింపు చేస్తున్నారు. ఈ క్రమంలో గల్ఫ్ దేశం యూఏఈ నుంచి నగదు ప్రవాహం భారీగా పెరిగింది. రూపాయి పతనం వేళ అక్కడ ఉన్న భారతీయుల నుంచి రెమిటెన్స్‌లు మూడు రెట్లు పెరిగినట్లు ఖలీజ్ టైమ్స్ కథనం వెల్లడించింది. యూఏఈ దిర్హామ్‌తో పోలిస్తే రూపాయి పడిపోతుండటంతో స్వదేశానికి డబ్బు పంపించడానికి ఇదే సరైన సమయమని ఎన్‌ఆర్‌ఐలు భావిస్తున్నారని పేర్కొంది. దాంతో ఈ అవకాశాన్ని వదులుకో కూడదని భావిస్తున్న భారతీయులు కొందరు ఎక్కువ మొత్తంలో నగదును స్వదేశానికి పంపిస్తున్నారని వెల్లడించింది. ఇదిలాఉంటే.. భారత్-అమెరికా డీల్‌పై అనిశ్చితులు, విదేశీ పెట్టుబడులు తరలిపోవడం వంటి కారణాలతో రూపాయి మారకం విలువ నానాటికీ క్షీణిస్తోంది. నేటి ట్రేడింగ్‌లో ఒక దశలో మన కరెన్సీ విలువ ఏకంగా 28 పైసలు పడిపోయి 90.43 వద్ద సరికొత్త జీవనకాల కనిష్ఠానికి పడిపోయింది. ఈ క్షీణత మరికొన్ని రోజులు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని, రూపాయి విలువ 90.70-91 మార్క్‌ను తాకనుందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కొన్ని నెలలుగా భారత ఈక్విటీ, డెట్ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్లు పెట్టుబడులను వెనక్కి తీసుకుంటుండటంతో, డాలర్లకు (జా ఆర్గీ÷÷జీస) గిరాకీ పెరిగి రూపాయి విలువపై ఒత్తిడిని పెంచుతోంది. వస్తువులకు చెల్లింపులు చేసేందుకు దిగుమతిదారులు భారీగా డాలర్లను కొనుగోలు చేస్తుండటం రూపాయి విలువపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది.

## కేరళలో భారీగా ఎక్సైజ్ తనిఖీలు

రూ.72 లక్షల నగదు పట్టివేత

ఎపికి చెందిన ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

తిరువనంతపురం

కొట్టాయంలో అంతర్రాష్ట్ర బస్సులో లెక్కల్లో చూపని సుమారు రూ.72 లక్షల నగదును ఎక్సైజ్ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా ఏపీ, కేరళ మధ్య నడిచే అంతరాష్ట్ర బస్సులో ఈ డబ్బును గుర్తించారు. వీటిని తరలిస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. క్రిస్మస్, నూతన సంవత్సరం, కేరళలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సందర్భంగా మాదకద్రవ్యాల, నల్లధనం అక్రమ రవాణ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడానికి రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీలు ప్రారంభించారు. కొట్టాయంలోని కురవిలంగాడ్‌లో జరిగిన తనిఖీలలో, అధికారులు బస్సులోని ఒక బ్యాగ్‌లో దాచిన నగదు కట్టలను కనుగొన్నారు. మరింత అనుమానం రావడంతో ఇద్దరు ప్రయాణికులను తనిఖీ చేయగా, వారి వద్ద మరింత నగదు ఉన్నట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న మొత్తం రూ.72 లక్షలు ఉందని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తులను ఏపీకి చెందిన షేక్ జాఫర్ (59), షాషాస్‌గా గుర్తించారు. డబ్బుకు సంబంధించి ఎలాంటి పత్రాలను ఇద్దరూ సమర్పించలేక పోయారు. ఇద్దరు అనుమానితులను తదుపరి దర్యాప్తు కోసం ఆదాయపు పన్ను శాఖకు అప్పగించారు. భారీగా పట్టుబడిన ఈ నగదు వెనుక హవాలా రాకెట్ ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుల ఫోన్‌లను కూడా జప్తు చేశారు. నిధులను ఉగ్రవాద కార్యకలాపాల వినియోగం కోసం తరలిస్తున్నారా? లేదా వేరే దేని కోసమా? అని తెలుసుకోవడానికి సైబర్ ఫోరెన్సిక్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులకు పట్టుబడకుండా ఉండేందుకు స్మగ్లర్లు అంతర్రాష్ట్ర బస్సులను ఎక్కువగా వినియోగిస్తుంటారు. చిన్న ప్రైవేట్ వాహనాల మాదిరిగా కాకుండా, బస్సులను తనిఖీల కోసం చాలా అరుదుగా ఆపివేస్తారు. ప్రయాణికులకు అసౌకర్యం కలుగుతుందని చాలా అరుదుగా మాత్రమే బస్సులను తనిఖీ చేస్తుంటారు. ఈ అవకాశాన్ని కొన్ని ముఠాలు అక్రమాల కోసం వాడుకుంటున్నాయి.

## సత్యసాయి ప్రశాంతి నిలయంలో వందేభారత్ స్టాప్

జనవరి 2నుంచి స్టాప్ అమలు చేస్తూ రైల్వేశాఖ ప్రకటన

అనంతపురం,

కలబురగి-బెంగళూరు-కలబురగి వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ఇకపై సత్యసాయి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్‌లోనూ నిలపనున్నట్లు రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రైలును జనవరి 2వ తేదీ నుంచి ఎస్ఎస్‌పీఎన్ స్టేషన్‌లో రెండు నిమిషాలసేపు స్టాపింగ్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే ఈ రైలు వేళలను కూడా సవరించినట్లు తెలిపారు. కలబురగి-బెంగళూరు ఎక్స్‌ప్రెస్ (నం. 22231) ఉదయం 5-15 గంటలకు కలబురగిలో బయలుదేరి, మధ్యాహ్నం 2 గంటలకు బెంగళూరుకు చేరేది. ఇకపై ఈ రైలు ఉదయం 6-10 గంటలకు బయలుదేరుతుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 22232) బెంగళూరులో 15 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరి, మునుపటి సమయంలోనే గమ్యస్థానానికి చేరుతుందన్నారు. ఇదేవిధంగా యశ్వంతపూర్-మచిలీపట్టణం ఎక్స్‌ప్రెస్ (నం. 17212) బెంగళూరులో జనవరి 1 నుంచి మధ్యాహ్నం 1-15 గంటలకు కాకుండా 12-45 గంటలకే బయలుదేరుతుందన్నారు. కానీ గమ్యస్థానానికి యథా ప్రకారంగానే చేరుతుందన్నారు. బెంగళూరు-భువనేశ్వర్ మధ్య నడిచే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ (నం. 18464)ను గిద్దలూరు స్టేషన్ నుంచి డోన్ స్టేషన్ వరకూ సమయాలను మార్పుచేసినట్లు తెలియజేశారు. ముంబై-కోయంబత్తూరు కుర్లా ఎక్స్‌ప్రెస్ (నం. 11013) జనవరి 1 నుంచి ధర్మవరం నుంచి ధర్మపురం స్టేషన్ వరకూ వేళలను స్వల్పంగా మార్పుచేసినట్లు వివరించారు.

## ఢిల్లీ వెళ్లిన డిప్యూటి సిఎం డికె

నాయకత్వ మార్పుపై మళ్లీ ఊహాగానాలు

బెంగళూరు,

కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారంనాడు ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పు వ్యవహారంపై ముందుగా కలిసి చర్చించుకోండంటూ కాంగ్రెస్ అధిష్ఠానం సూచించడంతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇటీవల పరస్పరం బ్రేక్‌ఫాస్ట్ ఆతిథ్యం ఇచ్చిపుచ్చుకోవడం జరిగాయి. ఇరువురు నేతలూ మీడియా ముందుకు వచ్చి తమ ఐక్యతను చాటుకున్నారు. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్ ఢిల్లీ పర్యటనకు బయలుదేరడం ఆసక్తికరమైంది. అయితే ఇదెలాంటి రాజకీయ పర్యటన కాదని బెంగళూరులో మీడియాకు డీకే తెలిపారు. ఢిల్లీలో ఒక వివాహ కార్యక్రమానికి హాజరవుతున్నాననీ, రెండు మీటింగ్‌లు కూడా ఉంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు. 'ఓట్ చోరీ'పై ఈనెల 14న ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించనున్న ర్యాలీ ఏర్పాట్లను కూడా తాను చూసుకోవాల్సి ఉందని చెప్పారు. కాగా సీఎం సిద్ధారామయ్యతో పాల్గొనాల్సిన ఒక కార్యక్రమం కోసం ఏఐసీసీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్ బుధవారం ఉదయం మంగళూరు వచ్చారు. కేపీసీసీ అధ్యక్షుడు డీకే మద్దతుదారులు ఈ సందర్భంగా 'డీకే-డీకే' అంటూ నినాదాలు చేశారు. దీనిపై డీకేను మీడియా ప్రశ్నించినప్పుడు, కొందరు మోదీ-మోదీ అంటూ నినాదాలు చేస్తారని, మరికొందరు డీకే-డీకే అని, ఇంకొందరు రాహుల్-రాహుల్ అని, సిద్ధు-సిద్ధు అని నినాదాలు చేస్తుంటారని, అందులో తప్పేమీ లేదని అన్నారు. జనం తమ ప్రేమాభిమానాలను చాటుకోవడం సహజమేనని తెలిపారు. మంగళూరులో కేసీ వేణుగోపాల్‌తో కలిసి ఒక కార్యక్రమంలో పాల్గొన్న సిద్ధరామయ్య సైతం.. అధిష్ఠానం పిలిస్తే ఢిల్లీకి వెళ్తానని చెప్పారు.

## అమెరికాలో తల్లీబిడ్డల హత్య కేసు

న్యూయార్క్,

అమెరికాలో ఎనిమిదేళ్ల క్రితం కుమారుడితో సహా దారుణ హత్యకు గురైన శశికళా నర్రా మర్డర్ కేసు నిందితుడిపై రివార్డ్ ప్రకటిస్తూ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును ఛేదించే క్రమంలో గత నెలలో నజీర్ హమీద్‌ను నిందితునిగా తేల్చిన దర్యాప్తు బృందం.. ప్రస్తుతం అతను పరారీలో ఉండటంతో అతడి ఆచూకీ తెలిపిన వారికి యాభై వేల అమెరికన్ డాలర్ల ప్రోత్సాహకం ఇస్తామని పేర్కొంది. అమెరికా న్యూజెర్సీలోని మాపుల్‌షేడ్ లో 2017 మార్చి 23న.. ఆంధ్రప్రదేశ్ కు చెందిన 40ఏళ్ల శశికళా నర్రా, ఆమె ఏడేళ్ల కుమారుడు అనీశ్ సాయిలు ఇంట్లో దారుణ హత్యకు గురయ్యారు. ఈ కేసులో తొలుత భర్త హనుమంత రావు నర్రాపై అనుమానం వ్యక్తం చేసిన అధికారులు.. ఆ తర్వాత గత నవంబర్‌లో ల్యాప్‌టాప్ ఆధారంగా అసలు నిందితుడిగా నజీర్ హమీద్‌ను తేల్చారు. అయితే.. అతను హత్య జరిగిన ఆరు నెలలకే భారత్‌కు తరలిపోయి.. ప్రస్తుతం అక్కడే తలదాచుకుంటున్నట్టు అమెరికా అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే హమీద్‌పై అరెస్ట్ వారెంట్ జారీచేసినట్టు ఎఫ్బీఐ తెలిపింది. దీంతో పాటు అతడిని మోస్ట్ వాంటెడ్ నిందితుల జాబితాలో చేర్చి, ఆచూకీ తెలిపిన వారికి 50వేల డాలర్లు ఇస్తామని వెల్లడించింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# విరాట్? సెంచరీకి రోహిత్ సెలబ్రేషన్స్

సౌతాఫ్రికాతో తొలి వన్డేలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సెంచరీ కదం తొక్కాడు. ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడుతూ రాంచీ స్టేడియంలో బౌండరీల వర్షం కురిపించాడు. మళ్లీ పాత విరాట్?ను గుర్తుచేస్తూ, 120 బంతుల్లోనే 135 పరుగులు చేసి క్లాస్ శాశ్వతం అని చాటిచెప్పాడు. విరాట్ సెంచరీ మార్క్ అందుకోగానే బెబ్బులిలా గర్జిస్తూ మైదానంలో సంబరాలు చేసుకున్నాడు. ఈ క్రమంలో విరాట్ సెంచరీని రోహిత్ శర్మ సెలబ్రేట్ చేసుకున్న తీరు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. 99 పరుగుల వద్ద విరాట్ ఫోర్ బాది సెంచరీ పూర్తి చేశాడు. దీంతో విరాట్ స్టేడియంలో సంబరాలు చేసుకుంటే, సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ డ్రెస్సింగ్? రూమ్?లో సెలబ్రేట్ చేసుకున్నాడు. ఈ సమయంలో రోహిత్ తన శైలికి భిన్నంగా కాస్త అగ్రెసివ్? మోడ్?లో కనిపించాడు. విరాట్ సెంచరీ చేయగానే లేచి నిలబడి చప్పట్లు కొడుతూ 'మాస్' లెవెల్?లో రోహిత్ సెలబ్రేట్ చేసుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్?గా మారింది.



తమ ఫామ్, ఫిట్?నెస్?పై సందేహాలు వ్యక్తం చేస్తున్న వాళ్లకు కౌంటర్ ఇచ్చినట్లుగా రోహిత్ రియాక్షన్ ఉందంటూ ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. అయితే రో-కో ద్వయం ఇప్పుడు కేవలం వన్డేల్లోనే ఆడుతోంది. 2027 వరల్డ్?కప్?లో ఆడాలనే ఉద్దేశంతోనే ఈ ఇద్దరు స్టార్లు పూర్తి ఫిట్?నెస్? మెయింటెన్ చేస్తున్నారు. అయితే కొంతకాలంగా ఈ ఇద్దరు ఎంత గొప్పగా ఆడినా, వరల్డ్?కప్ నాటికి పరిస్థితులు మారతాయని, ఆ జట్టులో ఈ ఇద్దరూ ఉంటారని కచ్చితంగా చెప్పలేం అంటూ ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో తొలి వన్డేలో రోహిత్, విరాట్ రాణించడంతో అభిమానులు ఫుల్ ఖుషీగా ఉన్నారు. 'రో-కో ప్యూర్ ఫ్రెండ్?షిప్' అని, ఈ ప్రదర్శనతో తమ సత్తా చాటుకున్నారని కామెంట్స్ చేస్తున్నారు. కాగా, ఈ మ్యాచ్?లో రోహిత్ శర్మ సైతం రాణించాడు. 51 బంతుల్లోనే 57 పరుగులు చేసి జట్టు భారీ స్కోర్ సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. ఇందులో 5 ఫోర్లు, 3 సిక్స్?లు ఉండడం విశేషం. రెండో వికెట్?కు రోహిత్- విరాట్ జోడీ 137 పరుగులు జోడించి, భారీ స్కోర్?కు పునాది వేసింది. అయితే యాన్సెన్ వేసిన టాస్ బంతిని అంచనా వేయలేక రోహిత్ ఎల్?బీడబ్ల్యూగా వెనక్కితిరగాల్సి



వచ్చింది. ఈ మ్యాచ్?తో రో-కో జోడీ అరుదైన ఘతన సాధించింది. భారత్ తరఫున అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్?లు ఆడిన జంటగా రోహిత్- కోహ్లీ నిలిచాడు. ఈ ఇద్దరూ ఇప్పటిదాకా 392 మ్యాచ్?ల్లో కలిసి ఆడారు. ఈ క్రమంలోనే దిగ్గజాలు సచిన్ తెందూల్కర్ - రాహుల్ ద్రవిడ్ (391 మ్యాచ్?లు)ను అధిగమించారు. ఇక ఈ ఇద్దరికీ రానున్న రెండేళ్లలో ఉన్న లక్ష్యం ఒకటే! ఫిట్?నెస్ కాపాడుకొని నిలకడగా రాణిస్తూ జట్టులో చోటును పదిలంగా ఉంచుకోవడమే. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో రోహిత్ ఫిట్?నెస్?కు మరింత ప్రాధాన్యం ఇస్తున్నాడు. బరువు తగ్గి విరాట్?తో పోటీ పడుతున్నాడు. వీళ్లు ఇలాగే రాణిస్తే, జట్టులో నుంచి తీసేయడానికి ఎవరూ ధైర్యం చేయరు.



# 2027 ప్రపంచ కప్ వరకు ఢోకా లేదు

### కోహ్లీకి భారత జట్టు బ్యాటింగ్ కోచ్ ఫుల్ సపోర్ట్

### కోహ్లీపై ప్రశంసల వర్షం కురిపించిన సితాంశు కోటక్

భారత్, సౌతాఫ్రికా మధ్య జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ అద్భుతమైన సెంచరీతో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ అద్భుత ప్రదర్శన తర్వాత భారత జట్టు బ్యాటింగ్ కోచ్ సితాంశు కోటక్ కోహ్లీపై ప్రశంసల వర్షం కురిపించారు. ముఖ్యంగా కోహ్లీ భవిష్యత్తు గురించి వస్తున్న ఊహాగానాలను ఆయన పూర్తిగా తోసిపుచ్చారు. కోహ్లీ ఫామ్, ఫిట్‌నెస్ ప్రపంచ స్థాయిలోనే ఉన్నాయని, అందుకే 2027 ఐసీసీ ప్రపంచ కప్ వరకు అతని స్థానం ప్రశ్నార్థకం కాదని కోటక్ స్పష్టం చేశారు. అయితే కోహ్లీ-రోహిత్ మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ ఉన్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో బీసీసీఐ అత్యవసర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయనుంది. రాంచీలో జరిగిన మొదటి వన్డేలో విరాట్ కోహ్లీ 135 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్‌తో జట్టుకు విజయాన్ని అందించాడు. ఈ ప్రదర్శన తర్వాత కోటక్ అతన్ని



కొనియాడారు. "ఇది నిస్సందేహంగా అద్భుతమైన ఇన్నింగ్స్. కోహ్లీ చాలా బాగా బ్యాటింగ్ చేశాడు. అతను పూర్తిగా అసాధారణమైన ఆటగాడు, బాధ్యత తీసుకుని అతను ఆడిన విధానం చాలా బాగుంది" అని కోటక్ అన్నారు. కోహ్లీ టెస్ట్, 20ల నుంచి రిటైర్ అయిన తర్వాత అతని భవిష్యత్తుపై వస్తున్న చర్చలను కోటక్ తోసిపుచ్చారు. కోహ్లీ తన ఫామ్, ఫిట్‌నెస్‌తో యువ ఆటగాళ్లు కలలు కనే స్థాయిలో ఇంకా ప్రదర్శన ఇస్తున్నప్పుడు, అతని భవిష్యత్తు గురించి చర్చించాల్సిన అవసరం లేదని కోటక్ స్పష్టం చేశారు. "అతని ఫిట్‌నెస్ చూస్తే, అతని గురించి ఏ ప్రశ్నలు అడగాల్సిన అవసరం లేదు" అని కోచ్ బలంగా నొక్కి చెప్పారు. మ్యాచ్ సమయంలో కోహ్లీ వెన్ను సమస్యతో ఫిజియోల వద్ద చికిత్స తీసుకున్న విషయంపై.. "నాకు తెలిసినంతవరకు అతని వీపు బాగానే ఉంది. అతను పర్వాలేదు" అని కోటక్ తెలిపారు. విరాట్ కోహ్లీతో పాటు రోహిత్ శర్మపై వస్తున్న విమర్శలను కూడా కోటక్ కొట్టిపారేశారు. కోహ్లీ, రోహిత్ ఇద్దరూ ప్రాక్టీస్ సమయంలో యువ ఆటగాళ్లకు తమ అనుభవంతో వారికి మార్గనిర్దేశం చేస్తున్నారని కోచ్ పేర్కొన్నారు. జట్టుకు అవసరమైనప్పుడు వారు బలమైన ప్రదర్శన ఇస్తున్నారని వివరించారు. రెండో వన్డేకు ముందు, జట్టు నిర్వహణ, సీనియర్ ఆటగాళ్ల మధ్య కమ్యూనికేషన్‌ను మెరుగుపరచడానికి బీసీసీఐ ఒక ముఖ్యమైన సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ ముఖ్యమైన సమావేశం డిసెంబర్ 3న రాయ్‌పూర్‌లో జరగనుంది. బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా.. సంయుక్త కార్యదర్శి ప్రభ్‌తేజ్ సింగ్ భాటియా, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఈ సమావేశానికి హాజరయ్యే అవకాశం ఉంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి సీనియర్ ఆటగాళ్లు, ప్రస్తుత టీమ్ మేనేజ్‌మెంట్ మధ్య ఉన్న కమ్యూనికేషన్ గ్యాప్‌ను తగ్గించడమే ఈ సమావేశం ప్రధాన లక్ష్యం. సెలెక్టర్లు, జట్టు నిర్వహణ పూర్తిగా ఏకీభవించేలా చూడటం, ఆటగాళ్ల కోసం మెరుగైన అభివృద్ధి ప్రణాళికలు, మొత్తం జట్టు పనితీరును మెరుగుపరచడం బీసీసీఐ లక్ష్యంగా పెట్టుకుంది.


# గంభీర్, అగార్కర్?తో బీసీసీఐ సమావేశం

రాంచీ వన్డేలో సౌతాఫ్రికాపై సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అద్భుతంగా రాణించారు. జట్టు భారీ స్కోర్ సాధించడంలో ఈ ఇద్దరు స్టార్లు బలమైన పునాది వేశారు. సొంతగడ్డపై టెస్టు సిరీస్? కోల్పోయిన పరిస్థితుల్లో, రో-కో టచ్?లోకి రావడం భారత్?కు కలిసొచ్చే అంశం. అయితే సీనియర్లు ఫామ్?లోకి వచ్చిన నేపథ్యంలో భారత్ హెడ్? కోచ్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్?తో బీసీసీఐ సడెన్?గా మీటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. సౌతాఫ్రికాతో రెండో వన్డేకు ముందుగానే ఈ మీటింగ్ ఉండనున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. డిసెంబర్ 3న సౌతాఫ్రికాతో రెండో వన్డే జరగనుంది. ఈ మ్యాచ్? కంటే ముందే ఈ మీటింగ్ ఏర్పాటు చేయనున్నారు. ఈ సమావేశానికి ఇటీవల నూతనంగా ఎన్నికైన బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ హాజరవుతారో లేదో ఇంకా క్లారిటీ రాలేదు. కానీ, బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా, జాయింట్ సెక్రటరీ ప్రభ్?తేజ్ సింగ్, కోచ్ గౌతమ్ గంభీర్, సెలక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగార్కర్ పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో ముఖ్యంగా రోహిత్-కోహ్లీ భవిష్యత్ గురించే చర్చించే అవకాశం ఉంది. అక్టోబర్?లో ఆస్ట్రేలియా సిరీస్, తాజాగా సౌతాఫ్రికాపై తొలి వన్డేలో రో-కో జోడీ రాణించింది. ఈ నేపథ్యంలో 2027 వన్డే వరల్డ్?కప్? టోర్నీకి రోడ్ మ్యాప్, రోహిత్, కోహ్లీ విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. అలాగే వచ్చే ఏడాది టీ20 వరల్డ్?కప్ టోర్నీ ఉండనుంది. దాంతోపాటు టీమ్ఇండియా ఇటీవల సౌతాఫ్రికాతో 2-0తో టెస్టు సిరీస్? ఓడడంపై రివ్యూ నిర్వహించే ఛాన్స్ ఉంది. ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా, భవిష్యత్?లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రణాళికలపై కీలక సమావేశం జరగనుంది. అయితే విరాట్- రోహిత్ టచ్?లోకి రావడం, భారీ స్కోర్లు సాధిస్తున్న క్రమంలో గంభీర్, అగార్కర్?తో బీసీసీఐ మీటింగ్ ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే ఈ ఇద్దరు టెస్టు ఫార్మాట్ నుంచి తప్పుకోవడానికి గంభీరే కారణం అనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అభిమానుల్లోనూ ఈ సమావేశంపై ఆసక్తి ఏర్పడింది.



# గంభీర్?ను పట్టించుకోని కోహ్లీ

సీనియర్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి టీమ్ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో పెద్ద ఎత్తున విభేదాలు ఉన్నట్లు సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది. రోహిత్-కోహ్లీ ఇద్దరూ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత నుంచి డ్రెస్సింగ్ రూమ్ వాతావరణం పూర్తిగా మారిపోయినట్టు తెలుస్తోంది. గంభీర్‌తో రో-కో జోడీకి మంచి రిలేషన్ లేదని, మాటలు కూడా సరిగ్గా లేవని సమాచారం. సౌతాఫ్రికాతో తాజాగా జరిగిన తొలి వన్డేలో వాళ్ల మధ్య విభేదాలు ఉన్నట్లు కనిపించింది. ఈ మ్యాచ్?లో సెంచరీ అనంతరం విరాట్ కోహ్లీ, గంభీర్?ను పట్టించుకోకుండా డ్రెస్సింగ్ రూమ్ వైపు నేరుగా వెళ్లిపోయిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక మ్యాచ్ ముగిసిన తర్వాత డ్రెస్సింగ్ రూమ్?లో రోహిత్- గంభీర్ మధ్య జరిగిన సంభాషణ కూడా వైరల్? అయ్యింది. ఇందులో గంభీర్?తో రోహిత్ కోపంగా మాట్లాడుతున్నట్లు కనిపిస్తుంది. ఇద్దరి ముఖాల్లో అసంతృప్తి కనిపిస్తుంది. ?ఈ వీడియోలు చూసిన రోహిత్- కోహ్లీ ఫ్యాన్స్ గంభీర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో ఫైర్ అవుతున్నారు. ఈ వివాదం ఇప్పుడు బీసీసీఐ వర్గాలను కూడా టెన్షన్‌కు గురిచేస్తుంది. గౌతమ్ గంభీర్‌తో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయనేది సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. ఈ ఇద్దరి భవిష్యత్తును కూడా దృష్టిలో ఉంచుకొని ఒక సమావేశం జరగొచ్చు. రాయ్‌పుర్ లేదా విశాఖపట్నంలో ఈ మీటింగ్





నిర్వహించే అవకాశం ఉందని సమాచారం. వన్డే క్రికెట్‌లో రీ ఎంట్రీలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరూ సూపర్ ఫామ్?తో దూసుకుపోతున్నారు. నాలుగు మ్యాచ్‌ల్లోనే హిట్‌మ్యాన్ ఒక సెంచరీతో పాటు రెండు హాఫ్ సెంచరీలు కొట్టాడు. అలాగే కింగ్ కోహ్లీ ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీతో సూపర్ ఫామ్‌లో కనిపించాడు. ఈ ఇన్నింగ్స్?లతో రిటైర్మెంట్ పుకార్లకు రో-కో జోడీ తమ బ్యాట్‌తోనే చెక్ పెట్టేసింది. "మేము ఇంకా ఆడతాం" అని ఇద్దరూ తమ బ్యాట్‌తో బలంగా చెప్పేశారు! ఇక మరోవైపు సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌లో 3-0 వైట్‌వాష్ తర్వాత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను తొలగించేద్దామన్న ప్రతిపాదనలు బీసీసీఐ గట్టిగా తోసిపుచ్చింది. "జట్టు పరివర్తన దశలో ఉంది. ఇప్పుడు ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోం. సెలెక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్‌తో చర్చలు జరుపుతాం. గంభీర్‌ను తొలగించే ఆలోచనే లేదు" అంటూ ఇప్పటికే బీసీసీఐ టాప్ అధికారి స్పష్టం చేశారు. మరి ఈ స్టార్ ప్లేయర్లు రోహిత్, విరాట్ అండ్ కోచ్ గంభీర్ విషయంలో బీసీసీఐ ఎలా ముందుకెళ్తుంది? వీళ్లను ఎలా కో ఆర్డినేట్ చేస్తుందనేది ప్రస్తుతం క్రీడావర్గాల్లో హాట్? టాపిక్?గా మారింది. బీసీసీఐ మీటింగ్ తర్వాతైనా వీళ్ల మధ్య సంబంధాలు ఎలా ఉంటాయో చూడాలి మరి!

# ఎవరైనా దేశవాళీలో ఆడాల్సిందే

టీమిండియా మాజీ సారథులు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరికీ బీసీసీఐ చాలా క్లియర్ మెసేజ్ పంపింది. వారి ఫామ్ అద్భుతంగా ఉన్నా, ఫిట్‌నెస్ మెరుగుపడినా.. జాతీయ జట్టుకు ఆడనప్పుడు తప్పకుండా దేశవాళీ క్రికెట్‌లో తమ రాష్ట్ర జట్లకు ప్రాతినిధ్యం వహించాల్సిందేనని బోర్డు కరాఖండీగా చెప్పింది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలో వచ్చిన ఈ కఠిన నిర్ణయం.. అత్యుత్తమ ఆటగాళ్లకు కూడా వర్తించనుంది. టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కోచ్ గౌతమ్ గంభీర్.. రోహిత్ శర్మకు ఒక విషయం స్పష్టం చేశారు. అదేంటంటే, 2027 ఐసీసీ వన్డే వరల్డ్ కప్ జట్టులో స్థానం నిలబెట్టుకోవాలంటే, విజయ్ హజారే ట్రోఫీలో కచ్చితంగా ఆడాల్సిందేనని ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు రోహిత్ శర్మ రాబోయే విజయ్ హజారే ట్రోఫీ సీజన్‌కు ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు తన లభ్యతను ధృవీకరించినట్లు రిపోర్టులు చెబుతున్నాయి. గతంలో బార్డర్-గవాస్కర్ ట్రోఫీకి ముందు, ఇదే పాలసీలో భాగంగా రోహిత్, విరాట్ కోహ్లీ ఇద్దరూ రంజీ ట్రోఫీలో కూడా ఆడాల్సి వచ్చింది. ఈ దేశవాళీ క్రికెట్ పాలసీకి విరాట్ కోహ్లీ కూడా లొంగక తప్పలేదు. ఢిల్లీ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీలో ఢిల్లీ తరఫున ఆడటానికి సిద్ధంగా ఉన్నట్లు అధికారికంగా ప్రకటించారు. కోహ్లీ గ్రూప్ దశలోని నాలుగు మ్యాచ్‌ల్లో ఆడనున్నాడు. ఢిల్లీ జట్టు డిసెంబర్ 24 నుంచి ప్రారంభమయ్యే ఈ టోర్నీలో తమ మొదటి మ్యాచ్‌ను ఆంధ్రతో అలూర్‌లో ఆడనుంది. దాదాపు 15 ఏళ్ల తర్వాత కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీలో ఆడటం ఇదే మొదటిసారి కానుంది. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ (రోహిత్), %=జదీ% (కోహ్లీ) కెప్టెన్‌లుగా తరచూ తలపడే ఈ ఇద్దరు దిగ్గజాలు, దాదాపు 15 ఏళ్లలో దేశవాళీ క్రికెట్‌లో ఒకరిపై ఒకరు ఆడలేదు. ఈసారి విజయ్ హజారే ట్రోఫీలో రోహిత్ (ముంబై), కోహ్లీ (ఢిల్లీ) గ్రూపులు వేరుగా ఉన్నప్పటికీ, వారి జట్లు కనుక నాకౌట్ రౌండ్స్‌కు చేరుకుంటే, ఈ ఇద్దరు భారత వెటరన్స్ ఒకరిపై ఒకరు తలపడే అద్భుతమైన అవకాశం ఉంది. ఈ పోరు కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ దేశవాళీ టోర్నమెంట్‌లోకి రోహిత్ శర్మ మరింత బలమైన ఆటగాడిగా తిరిగి వస్తున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనకు ముందు దాదాపు 11 కిలోల బరువు తగ్గి, ఫిట్‌నెస్‌ను గణనీయంగా మెరుగుపరుచుకున్న రోహిత్ మరింత చురుకుగా కనిపిస్తున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు తిరిగి వచ్చిన తర్వాత ఆడిన 4 మ్యాచ్‌ల్లో 86.33 సగటుతో ఏకంగా 259 పరుగులు చేసి, భారత్‌కు అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. ఇందులో రెండు హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీ ఉన్నాయి. ఇప్పుడు విజయ్ హజారే ట్రోఫీలో కూడా అదే ఫామ్‌ను కొనసాగించాలని రోహిత్ చూస్తున్నాడు.



# గ్రామంలో చేసిన సేవలను గుర్తించి గెలిపించండి

**వలిగొండ డిసెంబర్ 6 అక్షరకలం:**



గ్రామంలో చేసిన సేవలను గుర్తించి తనని గెలిపించాలని,గ్రామాన్ని అభివ ృద్ధి చేయడమే తన లక్ష్యమని లింగరాజుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బొడిగే లింగస్వామి గౌడ్ అన్నారు.ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివ ృద్ధి చేసి చూపిస్తానని అంతేకాకుండా గ్రామంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ,ఎవరి సమస్యనైనా పరిష్కారం కోసం క ృషి చేస్తానని,గ్రామంలోని సమస్యలపై ప్రభుత్వంతో పోరాడి నిధులు తీసుకువచ్చి గ్రామ సమస్యలను నెరవేరుస్తానన్నారు.లింగరాజు పల్లి గ్రామ ప్రజలు ఒకసారి అవకాశం ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నిస్వార్ధంగా సేవ చేస్తానన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి





**చిట్యాల : అక్షర కలం ( డిసెంబర్ 6)**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని చిట్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ అన్నారు.. నల్గొండ జిల్లా చిట్యాల మండలంలో స్థానిక కనకదుర్గ సెంటర్ వద్ద మహనీయుల విగ్రహాల వద్ద అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలో సమానత్వం కోసం పోరాటాలు చేశాడని , రాజ్యాంగం లో ప్రతి ఒక్కరికి సమాన ఓటు హక్కును కల్పించి రాజ్యాధికారంలో అన్ని వర్గాల ప్రజలకు భాగస్వామ్యం అయ్యేలా చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోకల అశోక్, పోకల యేసురత్నం, జంపాలా వెంకన్న, పోషబోయిన నరసింహ, %ంఎ% ఫరీద్, చిత్రాగంటి నాగరాజు, నూనె శ్రీకాంత్, దాసరి వెంకన్న, రుద్రారపు లింగస్వామి జిట్టా శ్రీకాంత్,గాదె రవి, కాటమయ,హరి, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి**

నల్గొండ జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అందరికీ సమానత్వపు హక్కును కల్పించాలని రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ చేసిన క ృషి ఎంతో అద్వితీయమైనదని అన్నారు. బి.ఆర్ అంబేద్కర్ అస్ప ృశ్యత నివారణ కోసం ఎన్నో ఉద్యమాలు చేసి సమాజంలో సమానత్వపు భావనను తీసుకువచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి మండల అధ్యక్షులు నోముల పురుషోత్తం ,ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి మేడి అర్జున్ ,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కావలి క ృష? ,అంబేద్కర్ యువజన సంఘంనాయకులు గ్యార శేఖర్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు అంబాల నవీన్ గంగాపురం గణేష్, బద్రి నరేష్ మాదిగ జిట్ట స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సాయి ఈశ్వరచారి మృతి కాంగ్రెస్,బిజెపి చేసిన ప్రేరేపిత హత్యనే

## బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి

**వలిగొండ డిసెంబర్ 06 అక్షరకలం:**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని బీసీ,ఎస్సీ, మాల మహానాడు,స్వర?కారుల సంఘాల ఆధ్వర్యంలో సాయి ఈశ్వరాచారి మ ృతికి నిరసనగా భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.రాహుల్ గాంధీ కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చినమాట నిలబెట్టుకోలేదని,అదే విధంగా బిజెపి పార్టీ బీసీలకు 42 శాతం పార్లమెంట్లో నైన్త్ షెడ్యూల్ చేర్చడానికి పార్లమెంట్లో మాట్లాడకపోవడం,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ బిజెపి పార్టీల నిర్లక్ష్య కారణంగానే సాయి ఈశ్వర్ మనస్థాపనతో కిరోసిన్ పోసుకొని కాల్చుకోవడం జరిగినదన్నారు.ఈ సందర్భంగా బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరితో పాటు పలువురు మాట్లాడుతూ సాయి ఈశ్వర్ చావుతో కాదు పోరాటంతోనే మన హక్కులు సాధించుకోవాలన్నారు.సాయి ఈశ్వర్ మ ృతి బాధాకరమని అతని కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





నాంపల్లి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి పూల వెంకటయ్య పూల మాల వేయడం జరిగింది.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



**వలిగొండ డిసెంబర్ 6 అక్షరకలం:**

అంబేద్కర్ ఆశ సాధనకు క ృషి చేయాలని జై భీమ్ యూత్ అసోసియేషన్ సభ్యులు అన్నారు.మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ అసమానతలు లేని సమాజం కోసం పాటుపడ్డాడని,పేద,బడుగు బలహీన వర్గాల,అభ్యున్నతికి క ృషి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కదిరేణి మురళి, సుక్క రాములు,గాడిపల్లి సురేష్,సుక్క ఉప్పలయ్య,గాడిపల్లి పోశయ్య,సుక్క స్వామి,కందుల మహేష్,కదిరేణి మహేష్,కందుల ప్రవీణ్,కందుల శివ,రాహుల్,శ్రవణ్,శివాజీ,అజయ్,సుక్క సంపత్,వినీల్,నవదీప్, తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ చట్టాలను మనదేశంలో ఎలా తెస్తారు

## ఇక్కడి సామాజిక పరిస్థితులు వేరు కదా

## కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కేంద్రంపై పోరాడుదాం

## రౌండ్ టేబుల్ సమావేశంలో కెటిఆర్ పిలుపు

**హైదరాబాద్**

ప్రపంచంలోనే అత్యంత కుబేరులు భారతదేశంలో ఉన్నారని, అలాగే అత్యంత పేదరికం కూడా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'ప్రపంచమే కుగ్రామం' అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ తెస్తే కుదరదని హెచ్చరించారు. ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లలో భాగంగా కొత్త సంస్కరణలు తెస్తున్నారని, అయితే.. సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏ చట్టాలు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందేనని కేటీఆర్ హెచ్చరిక చేశారు. తెలంగాణ భవన్‌లో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ మీటింగ్‌లో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోనియా గాంధీ ఢిల్లీలో వ్యతిరేకించిన బిల్లును, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడి నుంచే పోరాటాన్ని మొదలుపెడదామని పిలుపునిచ్చారు. ఢిల్లీలో కేంద్ర కార్మిక మంత్రిని, పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సభ్యులను కలుద్దామని.. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని అన్నారు. దీనిపై వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. దేశంలో 92శాతం మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకునేందుకు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.3,500 కోట్ల మేర బతుకమ్మ చీరల తయారీకి కేసీఆర్ ఆర్డర్ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే, కొందరు పిచ్చోళ్లు తెలియక ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నా నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే కేసీఆర్ చలించిపోయి పార్టీ తరఫున ఆర్థిక సాయం చేశారన్నారు. కనీసం పాలకుల్లో చలనమైనా వస్తుందని కేసీఆర్ సాయం చేశారని చెప్పుకొచ్చారు. నాలుగు దశాబ్దాల క్రితం చైనా జీడీపీ మనకన్నా తక్కువగా ఉండేదని, ఇప్పుడు మనది నాలుగు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అయితే, చైనాది అరవై ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థని




కేటీఆర్ తెలిపారు. చైనా ఎప్పటికప్పుడు ప్రజలకు అనుగుణంగా నూతన విధానాలు తీసుకురాబట్టే ఫలితాలు సాధించిందన్నారు. అన్నింటికీ ముందు.. పోరాడే పార్టీకి పార్లమెంట్‌లో తగిన సీట్లు ఇవ్వడమే కారణమన్నారు. లోక్‌సభలో బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల కాంగ్రెస్, బీజేపీలు కలిసి ఇలాంటి చట్టాలను తెస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోనోపోలీ వల్ల ఎలాంటి అనర్థం జరుగుతుందోనన్నారు. ఇండిగో విమానయాన సంస్థ వల్ల ప్రయాణికులకు ఐదు రోజులుగా జరిగిన అసౌకర్యం ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐదు రోజుల్లో వెయ్యి విమానాలు రద్దయ్యాయన్నారు.

# రెండేళ్లుగా మామిద ఏడ్వడం తప్ప చేసిందేమిటి?

## అసమర్థ పాలనతో ఎగిరెగిరి పడుతున్నావ్ రేవంత్

## సిఎం తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్,**

రెండేళ్లుగా కేసీఆర్ మీద, బీఆర్ఎస్ పార్టీ మీద పడి ఏడ్వడం తప్ప నువ్వు చేసిందేముంది రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిలదీశారు. ఈమేరకు సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కనకపు సింహాసనం మీద కూర్చోబెట్టినంత మాత్రాన శునకం తన బుద్ధి మార్చుకోదని.. అలాగే రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి సీట్లో కూర్చోబెట్టినా వెనుకటి గుణం మార్చుకోడు, మార్చుకోలేడు అని విమర్శించారు. విజయోత్సవాలు అంటూ విచ్చలవిడిగా తిరుగుతూ, వికృతంగా మాట్లాడటం వల్ల చేయనివి చేసినట్లు అయిపోవని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అబద్ధాలు ప్రచారం చేసినంత మాత్రాన, వాస్తవాలు మరుగున పడిపోవని అన్నారు. కేసీఆర్ అందించిన సంక్షేమ ఫలాలు ప్రజలు మరిచిపోరని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని పచ్చి అబద్ధం చెబుతున్న రేవంత్ రెడ్డి.. 6,47,479 రేషన్ కార్డులు మంజూరు చేసింది అబద్ధమా అని ప్రశ్నించారు. గతంలో కార్డు మీద నాలుగు కేజీల బియ్యం మాత్రమే ఇస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని ఆరు కేజీలకు పెంచి, కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి ఇచ్చింది అబద్ధమా అని నిలదీశారు. నల్లగొండ ప్రజల మీద కక్ష కట్టింది ఎవరు, ఎస్ ఎల్ బీ సీ ప్రాజెక్టును నెవర్ ఎండింగ్ ప్రాజెక్టుగా డిజైన్ చేసింది ఎవరు? ప్రాజెక్టును పడావు పెట్టింది ఎవరు? బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 3892 కోట్లు ఖర్చు చేసి, 11.48 కిలోమీటర్ల సొరంగం పనులు పూర్తి చేసింది నిజం కాదా? ఈ లెక్కలు మీ ప్రభుత్వం దగ్గర లేవా? పదే పదే ఎందుకు అబద్ధాలు చెబుతున్నారు రేవంత్ రెడ్డి అని నిలదీశారు. అనాలోచిత నిర్ణయాలు, నిర్లక్ష్యం, దుందుడుకు చర్యలతో ఇవాళ ఎస్ ఎల్ బీ సీని త్రిశంకు స్వర్గంలో పడేసింది మీరు కాదా అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా, ఎలాంటి స్టడీ నిర్వహించకుండా 8 మంది అమాయకుల ప్రాణాలను బలి కొన్నది మీరు కాదా అని ప్రశ్నించారు. రెండేళ్లలో కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్ళు ఇవ్వని నువ్వు ఇరిగేషన్ గురించి మాట్లాడితే ప్రజలకు ఇరిటేషన్ కలుగుతుందని అన్నారు. అక్రమంగా కృష్ణా నీళ్లను ఏపీ తరలించుకుపోతుంటే, అక్రమ ప్రాజెక్టులకు డీపీఆర్ లు తయారు చేస్తుంటే అడ్డుకోలేని రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ మీద పడి ఏడుస్తున్నడని విమర్శించారు. కనీసం ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న శవాలను కూడా ఇప్పటికీ బయటకు తీయలేని దద్దమ్మ ప్రభుత్వం మీది అని మండిపడ్డారు. పాలన గాలికి వదిలి ఫుట్ బాల్ ఆడుతున్నవని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఆటలాడటంపై ఉన్న శ్రద్ధ నీకు ప్రజా సమస్యల మీద, పరిపాలన మీద లేక పోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. భ్రమల నుంచి బయటికి వచ్చి చూడు రేవంత్ రెడ్డి అని హితవు పలికారు. నీ మోసాన్ని అన్ని వర్గాల ప్రజలు గుర్తించారు.. నీ చేతగాని పాలనను అన్ని వర్గాల ప్రజలు అసహ్యించుకుంటున్నరు.. నీ స్కాంల పాలనను ప్రతి ఒక్కరూ ఛీ కొడుతున్నరని అన్నారు. అందిన కాడికి దోచుకోవడం, అందరు కలిసి పంచుకోవడం ఇదే కదా మీరు చేసిందని ప్రశ్నించారు. మూటలు, వాటాలు, కమిషన్లు ఇదే కదా మీకున్న విజన్ అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. నలుదిక్కులా గద్దల్లా మారి భూములను ఖతం పట్టిస్తున్నరరని.. ముఖ్యమంత్రి, మంత్రులు కలిసి అందిన కాడికి దండుకుంటున్నరని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయలేని చేతగాని సర్కారు మీది అని విమర్శించారు. కూట్లో రాయి తీయని రేవంత్ రెడ్డి మాట్లాడితే ప్రపంచ స్థాయి అంటుండటం హాస్యాస్పదమని అన్నారు. తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ అంటూ.. ఎవరిని మభ్య పెడుతున్నవని ప్రశ్నించారు. ఇందులో ఎన్ని కోట్ల స్కాంకు ప్లాన్ వేసినవు. ఇందులో ఎవరి వాటా ఎంత అని నిలదీశారు. గాల్లో మేడలు కట్టడం, అబద్ధాలు చెప్పి రంగుల ప్రపంచం చూపడం మానేసి.. పాలన మీద దృష్టి సారించాలని హితవు పలికారు. చిల్లర మాటలు, వెకిలి చేష్టలతో రాష్ట్రం అభివృద్ధి చెందదు, ప్రజల సమస్యలకు పరిష్కారం లభించదని అన్నారు.

# షామీర్ పేట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## ట్రాక్టర్‌ను ఢీకొన్న లారీ..డ్రైవర్ మృతి

**హైదరాబాద్,**

మేడ్చల్ జిల్లా శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అలియాబాద్ చౌరస్తా దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అలియాబాద్ నుంచి శామీర్ పేట వైపు వెళ్తున్న ట్రాక్టర్‌ను శామీర్ పేట నుంచి వస్తున్న లారీ ఢీకొట్టింది. ట్రాక్టర్ అదుపు తప్పి రాంగ్ రూట్‌లోకి వెళ్లడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో మహారాష్ట్రకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ఆకాష్ (30) అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద ధాటికి ట్రాక్టర్ ఇంజన్ రెండు ముక్కలైంది. ఈ ప్రమాదంతో రాజీవ్ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇరువైపుల కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న ట్రాక్టర్?ను క్రేన్ సహాయంతో పక్కకు తొలగించి ట్రాఫిక్?ను క్లియర్ చేశారు. ఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. డ్రైవర్ మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ 1 గా నిలపడమే ధ్యేయం

## రైజింగ్ సమ్మిట్ లో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాలను కళ్ళకు కట్టినట్లు చూపించే ప్రయత్నం

## దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు చర్యలు

## నియోజకవర్గానికి నర్సింగ్ కళాశాల

## ప్రజాపాలన, ప్రజా విజయోత్సవ సభ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## 20 కోట్ల తో దేవరకొండ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## మెప్మా మహిళా సంఘాలకు 11.33 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కుల అందజేత

## మా హయాంలోనే ఎస్ఎల్ బిసి పూర్తి చేస్తామని ప్రకటన

## ఇందిరమ్మ చీర కట్టుకొని సర్పంచ్ అభ్యర్థులకు ఓటేయాలని పిలుపు

## పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ చేసింది ఏం లేదని ఎద్దేవా

అక్షరకలం ప్రతినిది, నల్గొండ

రాబోయే రోజుల్లో దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలబెడతామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా శనివారం ఆయన నల్గొండ జిల్లా, దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమానికి హాజరై సుమారు 20 కోట్ల రూపాయల వ్యయంతో దేవరకొండ మున్సిపాలిటీలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అంతేకాక మెప్మా మహిళా



సంఘాలకు 11 కోట్ల 33 లక్షల 46వేల రూపాయల బ్యాంకు లింకేజీ చెక్కులను అందజేశారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో, గంజాయిని అరికట్టడంలో, విద్య, వైద్యం, తదితర రంగాలలో తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే దేశంలోనే మొదటి స్థానంలో ఉందని అన్నారు. డిసెంబర్ 8, 9 తేదీలలో మహేశ్వరంలో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ సమ్మిట్ లో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమాలను ప్రపంచానికి కళ్ళకు కట్టినట్లు చూపించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, దేవరకొండ నియోజకవర్గానికి నర్సింగ్ కళాశాలను ఇస్తామని, ఇందుకుగాను వెంటనే అంచనాల రూపొందించి పంపించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. దేవరకొండ నియోజకవర్గం లో తండాల నుండి మండలాలకు, మండలాల నుండి జిల్లా కేంద్రానికి, జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్ కు రహదారులు నిర్మించేందుకు అలాగే ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు జిల్లా ఇన్చార్జి మంత్రి, అలాగే రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్ శాఖ మంత్రులను దేవరకొండ కు పంపించి దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ కోరిన విధంగా దేవరకొండ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించేలా పంపిస్తామని తెలిపారు. గిరిజనులు అత్యధికంగా ఉండే దేవరకొండ, అచ్చంపేట ప్రాంతాలలో మద్దిమడుగును పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని మద్దిమడుగులో ఏర్పాటు





చేసుకుందామని అన్నారు. దేవరకొండ లోని వెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి గతంలో నిధులు ఇవ్వడం జరిగిందని, అసంపూర్తిగా నిలిచిపోయిన దేవాలయ పనులను పూర్తి చేసినందుకు రానున్న ఆర్థిక సంవత్సరంలో నిధులు కేటాయించి పూర్తి చేస్తామన్నారు .దేవరకొండ జూనియర్ కళాశాల అభివృద్ధికి 6 కోట్ల నిధులు ఇస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలోని పెండ్లిపాకల తో పాటు, అన్ని లిఫ్ట్ ఇరిగేషన్లు ఈ అసెంబ్లీ హాయంలోనే పూర్తి చేస్తామని, అలాగే ఎస్ఎల్ బి సీని, డిండిని పూర్తి చేస్తామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో రెండేళ్లలో 61 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని ,24 గంటలు ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని, 25 లక్షల ముప్పై ఐదువేల రైతు కుటుంబాలకు 25614 కోట్ల రైతు రుణమాఫీ చేశామని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, రాష్ట్రవ్యాప్తంగా 22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తున్నామని, ఐటిడిఏ, చెంచులు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో అదనంగా 25 వేల ఇండ్లు ఇవ్వడానికి ప్రత్యేకంగా జీవో తీసుకువచ్చామన్నారు. గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న 2004 - 2014 వరకు లంబాడి తండాలు, ఆదివాసిగూడలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత తమదేనని అన్నారు. రాష్ట్రంలో మూడు కోట్ల 10 లక్షల మంది సన్న బియ్యం తింటున్నారని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం ఇవ్వటం లేదని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇవ్వడం వల్ల రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు బాగుపడుతున్నాయని ఆయన చెప్పారు. అవసరమైన, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు వెళ్లడం జరుగుతున్నదని, దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామన్నారు. ప్రజా ప్రభుత్వం పంపిణీ చేసిన ఇందిరమ్మ చీరలు కట్టుకొని మహిళా సోదరీమణులుసర్పంచ్ అభ్యర్థులకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

### కెసిఆర్ అక్కడే ఓట్లు అడగాలి.....

రాష్ట్ర ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు. గత ప్రభుత్వం కనీసం రేషన్ కార్డులో పేరు కూడా చేర్చలేదు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ ల ఉచిత విద్యుత్ ఉపయోగపడింది. దేశంలో తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే పేదలకు సన్న బియ్యం ఇస్తున్నాం. బీజేపీ పాలిత రాష్ట్రాలలో సన్న బియ్యం ఎందుకు ఇవ్వడంలేదో చెప్పాలి.ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన దగ్గర మేము ఓట్లు అడుగుతాం. డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చిన చోట కేసీఆర్ ఓట్లు అడగాలి, ప్రజలే తీర్పు చెప్తారు. పేదలకు ఇళ్లు ఇవ్వని కేసీఆర్ రూ. 2వేల కోట్లతో గడీ మాత్రం కట్టుకున్నాడు. ఆ పదేళ్లలో కాంగ్రెస్ అధికారంలో ఉండి ఉంటే 22 లక్షల ఇళ్లు ఇచ్చేవాళ్ళం. ఎస్టీలకు రిజ ర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్, కాంగ్రెస్ గిరిజనుల పార్టీ. కేసీఆర్ ఇంట్లో మాత్రమే కరెంట్ లేదు, ఫీజు, స్టార్టర్ కట్ చేసారు ప్రజలు. ఇద్దరు సర్పంచ్ లు, నలుగురు వార్డు మెంబర్ లతో కూర్చున్నాడు. మీకు మంచి రోజులు కాదు, కొడుకు, అల్లుడు, బిడ్డలు ముంచే రోజులు వస్తాయని జోష్యం చెప్పారు. బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడానికి నీ కొడుకు చాలు కెసిఆర్ అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అందరికీ న్యాయం జరిగింది. ఎస్ ఎల్ బి సి ట న్నెల్ లో 10 కిలోమీటర్ లు తవ్వ లేని అసమర్థ పాలన బిఆర్ఎస్ ది. టన్నెల్ కూలిన ప్రమాదంలో 8 మంది చనిపోతే బిఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు.



### మంత్రులను పంపిస్తా.....

దేవరకొండ అభివృద్ధికి సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ ను దేవరకొండకు పంపిస్తా. నర్సింగ్ కాలేజీ ప్రతిపాదనలు సిద్ధం చేయండి. జూనియర్ కాలేజీ అభివృద్ధికి కావలసిన నిధులు విడుదల చేస్తా. 10 ఏళ్లు నష్టపోయాం, 10 ఏళ్లు కష్టపడదాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పరిస్థితి మారింది. రాష్ట్రాన్ని దేశం లోనే నెంబర్ 1 చేసి తెలంగాణ మో డల్ ను దేశవ్యాప్తం చేస్తామని అన్నారు. మంచి వాళ్ళను సర్పంచ్ గా ఎన్ను కోండి. మంత్రితో కలిసి ఉండేవాళ్ళు, ఏమ్మెల్యే తో కలిసి పని చేసే వాళ్లకు స ర్పంచ్ గా అవకాశం ఇవ్వండి. ఇంది రమ్మ చీరలను వాళ్ల ఇంటికే పంపిస్తా. ఆ చీరలు కట్టుకొని కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ 2 ఏళ్లలో దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు తెలంగాణలో జరుగుతున్నాయని అన్నారు. నల్గొండ జిల్లాలోని రెండు లక్షల 50 వేల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని, జిల్లాలో లక్ష రేషన్ కార్డులు ఇచ్చామని, ధాన్యం కొనుగోలులో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూడు లక్షల 77 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని తెలిపారు. రానున్న మూడేళ్లలో ఎస్ఎల్బీ సీ టన్నెల్ను తప్పనిసరిగా పూర్తి చేస్తామని, డిండి ప్రాజెక్టుకు 1800 కోట్లు మంజూరు చేసి పనులు మొదలు పెట్టామని, అలాగే దేవరకొండ నియోజకవర్గం లో పెండ్లిపాకల, ఇతర లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేసి పూర్తి చేస్తామని తెలిపారు.మంత్రి వెంకట రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కొడంగల్ లాగానే దేవరకొండను రెండవ కోడంగల్ గా చూసుకోవాలని కోరారు. దేవరకొండ నియోజక వర్గానికి రహదారులు మంజూరు చేయాలని కోరారు.ఇటీవలే 254 కోట్లతో హ్యాం రోడ్లు మంజూరు కాగా, రాష్ట్రవ్యాప్తంగా 11 వేల కోట్లతో రోడ్లకు టెండర్లు పిలిచామని, రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతంగా ఉన్న దేవరకొండ, అచ్చంపేట అభివృద్ధికి ప్రత్యేక దృష్టి నిలపాలని, దేవరకొండ ఏరియా ఆసుపత్రిని వంద పడకల నుంచి 200 పడకులకు స్థాయి పెంచాలని కోరారు.ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.....దేవరకద్ర శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ దేవరకొండ ఏరియా ఆసుపత్రిని వంద పడకల నుండి 200 పడకలకు పెంచాలని, దేవరకొండకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని మంజూరు చేయాలని, పెండ్లి పాకలతో పాటు, ఇతర పెండింగ్ లిఫ్ట్ ఇరిగేషన్లు అన్ని పూర్తి చేయాలని, దేవరకద్ర జూనియర్ కళాశాలకు నూతన బిల్డింగ్ మంజూరు చేయాలని, నియోజకవర్గంలో 30 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయి పెంచడంతోపాటు, అవసరమైన చోట నూతన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను మంజూరు చేయాలని, మైదాన ప్రాంతంలో ఐటిఐ మంజూరు చేయాలని, దేవరకొండలోని వెంకటేశ్వర స్వామి దేవాలయానికి ఇదివరకే 11 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, అది మధ్యలోనే ఆగిపోయిందని, ఎస్డిఎఫ్ నిధులనుండి నిధులు మంజూరు చేసి దేవాలయం పూర్తిచేయాలని, మైనార్టీ ఉర్దూ మీడియం పాఠశాల మంజూరు చేయాలని, నియోజకవర్గంలోని తాండ నుండి మండలాలకు, మండలం నుండి జిల్లా కేంద్రానికి రోడ్లు మంజూరు చేయాలని, ఇందుకు రోడ్లకు నిధులు మంజూరు చేయాలని, కొత్తగా మంజూరైన మూడు మండలాలలో తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు భవనాలు ఇవ్వాలని, విద్యాపారంగా దేవరకొండను అభివృద్ధి చేయాలని, మిషన్ భగీరథ తాగునీరు దేవరకొండకు రావడం లేదని, ప్రత్యేకంగా మిషన్ భగీరథ ద్వారా డిండి, చందంపేట మండలాలలో తాగునీటిని సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్ రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీక ృష?, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత, పలువురు కార్పొరేషన్ల చైర్మన్లు, తదితరులు ఉన్నారు.

### -పనులకు శంకుస్థాపన.....

దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ రాష్ట్ర ముఖ్యమంత్రిని పూర?కుంభం మొమెంటుతో శాలువాతో సత్కరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దేవరకొండ మున్సిపాలిటీలో 13 కోట్ల రూపాయల వ్యయంతో వివిధ వార్డులలో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీలోని 7 ,9 ,10 వార్డులలో రెండున్నర కోట్ల రూపాయలతో మిగిలిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన .1 వ వార్డు నుండి 20 వ వార్డులకు వరకు 50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి డ్రైన్లకు, రెండు కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ట్రాక్ తో సహా స్టేడియం అభివృద్ధి పనులకు,మరో రెండు కోట్ల రూపాయల వ్యయంతో 19వ వార్డులో ఉన్న బిఎన్ ఆర్ పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా రాష్ట్ర ముఖ్యమంత్రి 11 కోట్ల 33 లక్షల 46 వేల రూపాయల విలువ గల బ్యాంకు లింకేజీ చెక్కులను మహిళ సంఘాలకు అందజేశారు.



# నిలిచి గెలిచేది నేనే.. గుగులోత్ కిషోర్ శివరామ్ నాయక్

. మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి గెలిపించండి

. టీడీపీ , సీపీఎం , సీపీఐ సారపాక మేజర్ గ్రామ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి

. గుగులోత్ కిషోర్ శివరామ్ నాయక్





**అక్షర కలం,భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 6:**

డిసెంబర్ 11 న జరగనున్న సారపాక గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రతి పాదించి తెలుగుదేశం పార్టీ, సీపీఎం , సీపీఐ పార్టీల బలపర్చిన ప్రజా కూటమి సర్పంచ్ అభ్యర్థిగా విస్తృతంగా పర్యటిస్తున్న సర్పంచ్ అభ్యర్థి కిషోర్ నాయక్. ఈ సందర్భంగా కిషోర్ నాయక్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మీలో ఒకడిగా ఉంటూ సారపాక పట్టణంలో ప్రతీ ప్రదేశంలో పర్యటిస్తూ సారపాకలోని సమస్యలు అన్ని గమనించాను. మీ యొక్క అభిష్టాలను తెలుసుకున్నాను.మీ అందరి ఆశీర్వాదంతో నన్ను సారపాక సర్పంచ్ గా గెలిపిస్తే సారపాక పట్టణంలోని ప్రతీ మారుమూల ప్రాంతానికి కూడా సిమెంటు రోడ్లు వేయిస్తాము.ప్రతీ ప్రాంతానికి డ్రైనేజీలు నిర్మించి, మురుగు నీటి నిర్వహణ చేపడుతాం.సారపాకలో ఇంటర్ డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు కృషి చేస్తాం.ఈ ఎస్ ఐ హాస్పిటల్ నిర్మాణం చేపడుతాముజర్నలిస్ట్ లకు ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు కృషి చేస్తాం.పారిశుధ్య ప్రణాళిక పక్కాగా అమలు పరచి స్వఛ్ సారపాక ను నిర్మిస్తాం. పచ్చదనాన్ని అభివృద్ధి చేస్తాం.ఎవరికీ అభ్యతరం లేని రీతిలో ఇంటిపన్నుల సమస్యను పరిష్కరిస్తాం.ఇంటి నిర్మాణానికి బ్యాంకు లోను ఇచ్చుటకు ముందుకు వారు వచ్చిన ఎడల గ్రామ పంచాయతీ నుండి సహకరిస్తాం.గ్రామ పంచాయతీ పరిధిలో సమస్యల పరిష్కారానికి హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి నిరీ?త కాల వ్యవధిలో సమస్యలు పరిష్కరిస్తాం.ప్రతీ ప్రదేశానికి వీధి లైట్లు ఏర్పాటు చేసి సక్రమంగా నిర్వహిస్తాం.పెన్షన్లు, తదితర ప్రభుత్వ పథకాల కొరకు ప్రజల సహాయార్థం గ్రామ పంచాయతీలో సహాయకేంద్రం ఏర్పాటు చేస్తాం.సుదీరకాలం నుండి పరిష్కారానికి నోచుకుని స్మశాన వాటిక సమస్యను తీరుస్తాం. అన్ని సౌకర్యాలతో పార్కును నిర్మిస్తాం.ఇంటర్నెట్తో కూడిన డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేస్తాం, పోటీ పరీక్షలకు అవసరం అయిన పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచుతాం.సీనియర్ సిటిజన్స్కు కార్యాలయం ఏర్పాటు చేసి, వారి కాలక్షేపానికి కావల్సిన సౌకర్యాలు సమకూర్చుతాం.యువత స్వయం ఉపాధికి కావల్సిన శిక్షణ అందజేస్తాం.ఐటీసీ కర్మాగారంలో స్థానిక యువతకు ప్రాధాన్యతాకు ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం.వారంతపు సంతకు సరియైన స్థలం ఎపిక చేసి అన్ని సామాన్లులతో సంతను నిర్వహిస్తాం అని సారపాక సర్పంచ్ అభ్యర్థి కిషోర్ నాయక్ అన్నారు.

# కొల్చారం మండలంలో... చాప కింద నీరులా సర్పంచ్ అభ్యర్థుల ప్రచారాలు....



**కొల్చారం, డిసెంబర్ 06(అక్షర కలం):-**

మెదక్ జిల్లా కొల్చారం మండలంలో 21 గ్రామపంచాయతీలో ఉన్నాయి. ప్రస్తుతం మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కావడంతో మిగతా సర్పంచ్ అభ్యర్థులు గుట్టుచప్పుడు కాకుండా ప్రచారాలు జోరుగా సాగిస్తున్నారు. ఒకవైపు బి ఆర్ఎస్ పార్టీ మరోవైపు కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీల సర్పంచుల అభ్యర్థులు వార్డ్ మెంబర్లు మామూలుగా వెళ్లి ప్రజలతో మాట్లాడి మాకు ఓటు వేయండి అని ప్రచారాలు చేస్తున్నారు. కొల్చారం మండలంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం సర్పంచ్ అభ్యర్థులు ఖరారు విషయంలో కానీ పోటీ విషయంలో కానీ ఇంత గట్టి పోటీ ఎప్పుడు ఇవ్వలేదని ప్రజలు అంటున్నారు.

# ఆర్ఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు..

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06:**

జిల్లాలోని మందమర్రి పట్టణంలో ఆర్ఎంపి డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని మనో వికాస్ పాఠశాలలో ఆర్ఎంపీ వైద్యులు డాక్టర్, బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీ వైద్యుల సంఘ నాయకులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దళితులకు అణగారిన వర్గాల కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి వైద్యులు గాజుల శంకరయ్య, ఆయిల్ల లక్ష్మణ్, తిప్పని శ్రీనివాస్, ఎండి మతిన్ ఖాన్, విజయ్ శర్మ లు పాల్గొన్నారు.



# సుజాత నగర్ లో అంబేద్కర్ 69వ వర్ధంతి

**అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:**

కొత్తగూడెంజిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ నగర్ వాసుల ఆధ్వర్యంలో అంబేద్కర్ 69వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు, పాల్గొన్న వారందరూ అంబేద్కర్ విగ్రహానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు , ఈ సందర్భంగా వర్ధంతి తోపాటు విగ్రహ ఏర్పాటు మూడవ వార్షికోత్సవ సభ నిర్వహించారు ఈ సభ ప్రముఖ అంబేద్కర్ వాది వేల్పుల భాస్కర్ అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు అంబేద్కర్ వాదులు మాట్లాడుతూ ఈ దేశ సమస్త జీవరాశికి సమాన హక్కులు తను రాసిన రాజ్యాంగం ద్వారా అందించిన మహానుభావుడు









అంబేద్కర్ అని, ఆయన బహుజనుల కోసం దళితుల కోసం మహిళల కోసం ఎనలేని జ్ఞాన పోరాటాలు నిర్వహించారని , ఓటు అనే ఆయుధాన్ని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కు గా అందించారని అన్నారు, ఆయన వర్ధంతి రోజున అందరూ ప్రతిజ్ఞ భూని రాజ్యాంగ రక్షణ కోసం కృషి చేయాలని, నేడు అన్ని వర్గాల ప్రజలు స్వేఛగా జీవిస్తున్నారు అంటే ఆ మహనీయుని త్యాగఫలమేనని తెలిపారు, దేశ పీడిత ప్రజల కోసం అంబేద్కర్ తన కుటుంబాన్నే త్యాగం చేశారని, బాబాసాహెబ్ ఆశయ సాధన కోసం అందరూ పనిచేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, శానిటైజర్ అధికారి అశోక్ చౌహన్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జేబీ శౌరి, ప్రముఖ న్యాయవాది మారపాక రమేష్, జ బి పి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, మాదిగ వనభోజనాల రూపకర్త చదలవాడ సూరి, మాదిగ జేఏసీ నాయకులు మోదుగు జోగారావు ,ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి కనకం సూరిబాబు ,మాజీ కోఆప్షన్ నెంబర్ సయ్యద్ మీరాభి, సిపిఐ మండల నాయకులు బొడ్డు కేశవరావు, జలగం యువసేన నాయకులు సయ్యద్ యాకూబ్ అలీ, వార్డ్ ఆఫీసర్ రవి ,మాదిగ ఐక్యవేదిక మండల కార్యదర్శి గుండేటి వెంకట రాములు, గౌరవ సలహాదారులు కత్తి వెంకన్న, మురిపిటి రాములు, సహాయ కార్యదర్శులు కేసు పాక వెంకటేశ్వర్లు ,గుండేటి ఆదినారాయణ, తడికమల్ల దిలీప్ ,ప్రత్యేక ఆహ్వానితులు మంద రాజు ,మురిపిటి నాగేష్, ఎర్రం వరయ్య ,కాకటి బాబు, మాదిగ యువజన నాయకులు మొగిలి పాక మురళీకృష? ,కుంపటి నాగరాజు, గంగపురి వెంకటేశ్వర్లు ,వేల్పుల రాజు ,మంద చంటి, దంసలపూడి గాంధీ ,గుండేటి దుర్గా, కాకటి నరసింహారావు, గద్దం రాజేందర్, తోకల వెంకటేశ్వర్లు, దంసలపూడి నాగరాజు ,ఈట వెంకట సాయి, కత్తి కృష?, దంసలపూడి పవన్, ఇనుపనూరి రమేష్ ,తేలూరి ఉదయ్ ,గుర్రం పవన్ ,కవులూరి దుర్గారావు ,కేసు పాక శ్రీను, కాకటి సుందరం, కేసు పాక పుల్లయ్య, దంసలపూడి గాంధీ, గుర్రం వీరస్వామి, మార్క్ రాజు, కత్తి మనోజ్, కుక్క ముడి సాత్విక్, షాష, చర్ల అమృతరావ్, తిరుపతయ్య, ఈట వెంకటమ్మ, దంసలపూడి అమృత ,తోకల భవాని ,గుర్రం ఆరోగ్యం, షేక్ షకీల, కుక్క ముడి అంజమ్మ ,దంసలపూడి ఉమా, కుక్కముడి దుర్గ, గద్దల అలివేలు ,కాకటి సరోజిని, కత్తి పుల్లమ్మ, వేల్పుల రేణుక ,కేసు పాక రాజ్యలక్ష్మి, కత్తి సంతోషం, కేసు పాక సీతారాములు ,గుర్రం రాధ, కేసు పాక లక్ష్మి ,మంద మెర్సి తదితరులు పాల్గొన్నారు

# ఫారెస్ట్ కాంట్రాక్టర్లు సమస్యలు పరిష్కరించాలి



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06:**

సింగరేణి వ్యాప్తంగా అటవీ పనులు నిర్వహిస్తున్న ఫారెస్ట్ కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఫారెస్ట్ కాంట్రాక్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాధినేని సదానందం డిమాండ్ చేశారు. శనివారం జిల్లాలోని మందమర్రి పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి వ్యాప్తంగా సివిల్ డిపార్ట్మెంట్ మాదిరిగా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు కూడా కాంట్రాక్టర్ కు క్లాస్ వైజ్ రిజిస్ట్రేషన్ యాజమాన్యం ఏర్పాటు చెయ్యాలని, నర్సరీ టెండర్లు పాత పద్ధతిలో నిర్వహించాలని, ఓబి ప్లాంటేషన్ లో సర్వైవల్ విధానాన్ని తీసివేయాలని, ట్రెంచ్ లేని బ్లాక్ ప్లాంటేషన్స్ కు కూడ సర్వైవల్ విధానాన్ని తీసివేయాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఎస్ఆర్ రేట్ లను మార్కెట్ రేట్లకు అనుగుణంగా సవరించాలని, యాజమాన్యం తక్షణమే ఫారెస్ట్ కాంట్రాక్టర్ సంఘంతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు అన్నం రమేష్, చీఫ్ ఆర్గనైజర్ సెక్రటరీ షేక్ జాన్ ఖాన్, సెక్రటరీలు ఎం సుధాకర్, ఎం శ్రీనివాస్, వి రమేష్ రావు లు పాల్గొన్నారు.

# సింగరేణి వ్యాప్తంగా కార్మికుల చేరికలతో యూనియన్ బలోపేతం

## సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06:**

సింగరేణి వ్యాప్తంగా కార్మికుల చేరికలతో యూనియన్ బలోపేతం అవుతుందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి తెలిపారు. జిల్లాలోని మందమర్రి ఏరియా కాసిపేట గనిపై శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పలువురు కార్మికులు స్వఛ్ఛందంగా యూనియన్ లో చేరగా, వారికి యూనియన్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి గెలిచిన సంఘాలు కార్మికుల సమస్యలు పట్టించుకోకపోవడంతో కార్మిక వర్గంలో సంఘాలపై తీవ్ర అసంతృప్తి నెలకొందని తెలిపారు. సింగరేణి కార్మికులకు సొంతింటి కళ సాకారం చేయాలని, పెర్క్స్ పై ఆదాయం పన్నును కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి యజమాన్యమే భరించాలని, మారుపేర్ల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, తదితర న్యాయమైన డిమాండ్ల సాధనకు సిఐటియు నిరంతరంగా ఉద్యమిస్తుందన్నారు. సిఐటియు చేపట్టిన కార్యక్రమాలు, ఆందోళనలతో కార్మికులు యూనియన్ పట్ల ఆకర్షితులై సింగరేణి వ్యాప్తంగా అనేకమంది కార్మికులు స్వఛ్ఛందంగా యూనియన్ లో చేరి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్నారన్నారు. పోరాటాలతోనే కార్మికుల హక్కులు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. సింగరేణిలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అన్ని జాతీయ కార్మిక సంఘాలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని, ఐక్య పోరాటాలతోనే కార్మికుల హక్కులు సాధ్యం అవుతాయని, గెలిచిన ప్రాథమిక సంఘాలతో పాటు అన్ని కార్మిక సంఘాలు ఐక్య పోరాటాలకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్, నాయకులు దెబ్బటి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



# భారతరత్న డాక్టర్, బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06:**

రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు జిల్లాలోని మందమర్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సింగరేణి ఉన్నత పాఠశాల ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి శనివారం అంబేద్కర్ సంఘం, మాల మహానాడు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాజ్యాంగం ద్వారా అనేక హక్కులు అమలయ్యాయని, ప్రతి ఒక్కరు అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు దాసరి రామన్న, జిల్లా అధ్యక్షులు గజ్జెల్లి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి నాగుల దుర్గయ్య, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడం శ్రీనివాస్, అధికార ప్రతినిధి బండ రవి, ముఖ్య సలహా దారుడు గొర్రె ప్రసాద్, సీనియర్ నాయకులు కనకం రవీందర్, పల్లె నర్సింగ్, వీరస్వామి, మొయ్య రాంబాబు, కోడిపెల్లి రాజం లు పాల్గొన్నారు.


# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 జయంతి

**అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రామ టాకీస్ ఏరియా 28వ వార్డులో తెలంగాణ దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బీరా రవీందర్



మాట్లాడుతూ అంబేద్కర్ ఒక గొప్ప మహానీయుడు రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి జరుపుకోవాలని చాలా సంతోషంగా ఉందని బిర రవీందర్ అన్నారు అలాగే ఆయనతో



పాటు ఉన్న నిరంజన్ నిర్మల కుమారి కాశీ రాము కుమార్ తిమ్మారావు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాజ్యాంగ పరిరక్షణకై అందరం ఏకం కావాలి

## దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 6 :





దేశంలోని ప్రజలందరి కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని అందించాడని, పార్టీలకు అతీతంగా దళితులు, బహుజనులు, మైనారిటీలు ఏకమై రాజ్యాంగాన్ని పరిరక్షించాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి పిలుపునిచ్చారు. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి పురస్కరించుకొని శనివారం సిద్దిపేట హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో జనజాగృతి కళాసమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి నాయకులందరూ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కవి, రచయిత ముక్కెర సంపత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ కేడం లింగమూర్తి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ దేశంలోని పౌరులందరూ స్వేఛగా, సమానత్వంగా, నిరభయంగా బతికేలా భారత రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ హక్కులు కల్పించాడని అన్నారు. జీవితాంతం బడుగుల అభ్యున్నతి కోసం శ్రమించాడని తెలిపారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ గురించి, మహిళల అభివ ృద్ధి గురించి నిరంతరం శ్రమించాడని అన్నారు. ఆయన త్యాగాన్ని నేటితరం అవగాహన చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, చిత్తారి రవీందర్, మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మ, సరోజన, వల్లపు రాజు, ప్రజాసంఘాల నాయకులు కొయ్యడ కొమురయ్య, బత్తుల చంద్రమౌళి, వెన్న రాజు, గొర్ల ఐలేష్ యాదవ్, గడిపే కొమురయ్య, నాయకులు బంక చందు, బూరుగు క ృష?స్వామి, గడిపె బాలు, పెరుమాండ్ల నర్సాగౌడ్, గట్టు రాములు, కైలు నాయక్, బోయిని రాజమల్లయ్య, పచ్చిమట్ల రాధ, బోయిని కమల తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఏవైనా సమస్యలు, సమాచారాన్ని తెలియజేసేందుకు తన ఫోన్ నెంబర్ 9676845846 కు తెలియజేయాలని గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు, ఐ ఏ ఎస్ అధికారి రవి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు .



అక్షర కలం సూర్యాపేట

జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, శాంతియుత వాతావరణం లో సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. అదే సమయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూ.చా తప్పకుండా పాటించాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన,అలాగే ఎన్నికలకు సంబంధించి ఏవైనా సమస్యలను, ఫిర్యాదులను నేరుగా తన ఫోన్ నెంబర్ కు తెలియజేయాలని ఆయన కోరారు.

## అంబేద్కర్ అందరివాడు. బాబా సాహెబ్ కు ఘన నివాళులర్పించిన సత్తుపల్లి ఎమ్మెల్యే దంపతులు.









అక్షర కలం/ సత్తుపల్లి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సత్తుపల్లి పట్టణం లోని అంబేద్కర్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగిన ప్రముఖులలో ముఖ్యుడు మన అంబేద్కర్ అని,భారతదేశంలో ఉన్న అన్ని రకాల వ్యవస్థలకు రూపకల్పన చేసి మన దేశాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసినమహెూన్నతవ్యక్తిఅని,రాజ్యాంగ రూప శిల్పి,ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త.అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో క ృషి చేశారు.స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, భారతరత్న, ఎవరి కుల వ ృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీ లేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని దానిని ఆయన సమర్థించారు అని, అంబేద్కర్ ఏం ఒక్క కులానికో మతానికో చెందిన వారు కాదు అని ఆయన అందరి వాడు అని అన్నారు..ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## తెలంగాణ రైజింగ్-2047? గ్లోబల్? సమ్మిట్?కు ఒడిశా సీఎం ను కలిసి ఆహ్వాన పత్రిక ను అందజేసిన మంత్రి వాకిటి శ్రీహరి:

హైదరాబాద్: డిసెంబర్ 6, ( అక్షర కలం న్యూస్):

హైదరాబాద్? భారత్ ఫ్యూచర్? సిటీలో ఈనెల 8,9 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న.. తెలంగాణ రైజింగ్-2047? గ్లోబల్? సమ్మిట్?కు హాజరవ్వాలని.. ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాజ్హి ని ప్రత్యేకంగా ఆహ్వానించారు రాష్ట్ర క్రీడా, పశు సంవర్ధక,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. భువనేశ్వర్ లో ఈ రోజు సచివాలయం లో సీఎం మోహన్ చరణ్ మాజ్హి ని మంత్రి శ్రీహరి కలిశారు. మంత్రి శ్రీహరి ని సాదరంగ ఆహ్వానించి షాలువాతో సత్కరించారు ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాజ్హి..ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం.. ప్రత్యేకంగా ముద్రించిన గ్లోబల్? సమ్మిట్? ఆహ్వాన పత్రికను ఒడిశా ముఖ్యమంత్రి కి అందజేశారు. 3 ట్రిలియన్? డాలర్ల ఆర్థిక వ ృద్యే లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతుందని మంత్రి వాకిటి శ్రీహరి వివరించారు. దీనికి అనుగుణంగా అన్ని రంగాల వ ృద్ధి లక్ష్యాలు, భవిష్యత్తు లో అనుసరించే ప్రణాళికలను విశ్లేషించేలా తెలంగాణ రైజింగ్?-2047 విజన్? డాక్యుమెంట్?ను రూపొందించినట్లు మంత్రి వివరించారు. నీతి అయోగ్? సలహాలు సూచనలతో పాటు.. వివిధ రంగాల నిపుణుల ఆలోచనల మేరకు తయారు చేసిన ఈ విజన్? డాక్యుమెంట్?ను గ్లోబల్? సమ్మిట్?లో ఆవిష్కరించనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాజ్హి కి వివరించారు. ఈ సందరరేగా ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాజ్హి మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కి ఆహ్వానించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కి ,స్వయంగా ఒడిశా కి వచ్చి తనకు ఆహ్వానపత్రాన్ని అందచేసిన మంత్రి శ్రీహరి కి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఒడిశా ముఖ్యమంత్రి కి జ్ఞాపిక ను అందజేశారు మంత్రి వాకిటి శ్రీహరి.



## 15 వ బేటాలియన్ లో ఘనంగా హెూంగార్డ్స్ రైసింగ్ డే పరేడ్





అక్షర కలం/ సత్తుపల్లి

: సత్తుపల్లి మండలం బి.గంగారం లో శనివారం నాడు 63వ హెూంగార్డ్స్ రైసింగ్ డే ను పురస్కరించుకొని,15 వ బెటాలియన్ పెరేడ్ గ్రౌండ్ నందు రైసింగ్ పరేడ్ నిర్వహించడం జరిగింది. హెూంగార్డ్స్ గౌరవ వందనం స్వీకరించి,కమాండెంట్ ఎన్.పెద్దబాబుమాట్లాడుతూ..హెూంగార్డ్ వ్యవస్థ పోలీసు శాఖలో అంతర్ భాగమే.. ప్రజల రక్షణ, అంతర్గత భద్రతలో పోలీస్ శాఖకు తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో 1946 డిసెంబర్ 6న స్వఛరేదంగా ఏర్పాటైనదే హెూంగార్డ్ వ్యవస్థ అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో, శాంతి%--%భద్రతల పరిరక్షణలో, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ చేస్తున్న క ృషికి అదనపు బలం అందించేందుకు స్వఛరేద సేవా భావంతో పనిచేసే, శిక్షణ పొందిన సిబ్బందే హెూంగార్డ్స్ అని, హెూంగార్డ్స్ కూడా పోలీస్ వ్యవస్థలో భాగమని, వారి సంక్షేమానికి పోలీసు శాఖ కట్టుబడి ఉంది అన్నారు.హెూంగార్డ్స్ సిబ్బంది రోజువారీ వేతనాన్ని రూ921 నుండి రూ1000కి పెంచడం, పరేడ్ అలవెన్స్ను రూ100 నుండి రూ200కు పెంచడం జరిగింది. అలాగే పోలీసు సిబ్బందితో సమానంగా రెయిన్ కోట్, ఉలెన్ జాకెట్ వంటి అవసరమైన సామాగ్రి అందించడం జరుగుతుంది. యాక్సిడెంటల్ భీమా ప్రయోజనాలు అందిస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా సాధారణ, అసాధారణ మరణం పొందిన హెూంగార్డ్ కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.5 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా మంజూరు చేయడం జరుగుతుంది, అలాగే రాజీవ్ ఆరోగ్య శ్రీ మెడికల్ సర్వీసుల కోసం ప్రతిపాదన పరిశీలనలో ఉందని అన్నారు. అర్హత కలిగిన హెూంగార్డ్ సిబ్బందికి డబుల్ బెడ్రూమ్ ఇండ్ల మంజూరుపై పరిశీలన కొనసాగుతోందని, త్వరలో కొత్త హెూంగార్డ్స్ నియామకాలు చేపట్టడానికి సన్నహకాలు జరుగుతున్నాయని అన్నారు. సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. పోలీస్ కానిస్టేబుళ్లకు ఏమాత్రం తీసిపోకుండా, మీకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి, ఉన్నతాధికారుల ప్రశంసలు పొందాలని, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన హెూంగార్డ్ సిబ్బందిని రివార్డ్స్ ద్వారా ప్రోత్సహించడం జరుగుతుంది అన్నారు. అనంతరం బెటాలియంలోనిర్వహించినటువంటి స్పోర్ట్స్ లో గెలుపొందిన వారికి మెడల్స్ తో సత్కరించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసాపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమాండెంట్ ఎ. అంజయ్య , ఆర్ ఐ లు, ఆర్ యస్ ఐ లు ఇతర పోలీసు అధికారులు మరియు హెూంగార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## ఉచితంగా జిపి అభ్యర్థుల నామినేషన్ పత్రాలను రాసి ఇచ్చినందుకు అడ్వకేట్ ఆనంద్ కు కృతజ్ఞతలు తెలిపిన అభ్యర్థులు.

ఇల్లందు / అక్షరకలం

ఇల్లందు, టేకులపల్లి మండలాల పంచాయితీలకు పోటీ చేసే అభ్యర్థులకు ఉచితంగా నామినేషన్ పత్రాలను పూరించిన నోటరీ అడ్వకేట్ దంతాల ఆనంద్ ను అభ్యర్థులు క ృతజ్ఞతలు తెలిపారు. ఇల్లందు మండలం, టేకులపల్లి మండలం అన్ని పంచాయతీలకు సంబంధించిన సర్పంచ్ వార్డ్ సభ్యుల నామినేషన్ పత్రాలు స్క్రూటినీలో అంగీకరించినట్లు అభ్యర్థులు అడ్వకేట్ ఆనంద్ కు తెలిపినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులందరూ విజయం సాధించాలని అడ్వకేట్ ఆనంద్ ఆకాంక్షించారు.



## గ్రామ పంచాయతీ ఎన్నికలలో మైక్రో అబ్జర్వర్స్ పాత్ర చాలా కీలకమైంది

జిల్లా సాధారణ ఎన్నికలపరిశీలకులు జి రవి నాయక్





అక్షర కలం సూర్యాపేట

శనివారం సమీక ృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సూక్ష్మ పరిశీలకులు, జోనల్ ఆఫీసర్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందరరేగా సాధారణ పరిశీలకులు జి.రవి నాయక్ మాట్లాడుతూ త్వరలో 3 విడతలలో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎన్నికలలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకమని అన్నారు. ఒకరోజు ముందుగానే సూక్ష్మ పరిశీలకులు పోలింగ్ స్టేషన్ కు చేరుకొని పోలింగ్ కేంద్రాన్ని సూక్ష్మంగా పరిశీలించి ఎన్నికలు సజావుగా సాగే విధముగా చూసే బాధ్యత సూక్ష్మ పరిశీలనకు ఉంటుందని తెలిపారు. వారి నివేదికలు కచ్చితంగా ఎన్నికల నిబంధనలకు లోబడి సమర్పించాలని చెప్పారు. అలాగే జోనల్ అధికారులు 7,8 గ్రామ పంచాయతీలకు ఒక రూట్ మ్యాప్ ఏర్పాటు చేసుకొని ఎలక్షన్ సిబ్బందిని, పోలీసు సిబ్బందిని, పోలింగ్ సామాగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు చేర్చే విధంగా బాధ్యత తీసుకోవాలని అన్నారు. అలాగే పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలలో అత్యవసరంగా ఏమైనా పోలింగ్ మెటీరియల్ కావాలన్నా, సిబ్బందికి భోజనాలు చూసే బాధ్యత జోనల్ అధికారి కి ఉంటుందని తెలిపారు. ట్రైనింగ్ లో ఇంకా ఏమైనా సందేహాలు, సలహాలు కావాలన్నా ట్రైనర్ను సంప్రదించి తెలుసుకోవాలని, ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ విధులు నిర్వహించాలని తెలిపారు. తదుపరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్స్ భాద్యతగా పనిచేయాలని, జోనల్ అధికారులకు 7, 8 పోలీస్ స్టేషన్స్ మీ పరిధిలో ఉంటాయని, ప్రతి పోలింగ్ స్టేషన్ ను పరిశీలించాలని, ఆ పోలింగ్ స్టేషన్ నివేదిక సంబంధిత అధికారుల వద్ద ఉంటుందని అట్టి నివేదిక ప్రకారంగా నడుచుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి పోలింగ్, పోలీస్ సిబ్బందిని, పోలింగ్ మెటీరియల్ అలాగే పోలింగ్ రోజున పోలింగ్ సిబ్బందికి ఆహారము, అత్యవసరం అయితే కావాల్సిన మెటీరియల్ చేరవేసే బాధ్యత జోనల్ అధికారికి ఉంటుందని, పోలింగ్ రోజు మండల కేంద్రానికి, సమస్యత్మక గ్రామాలకు దగ్గరగా అందుబాటులో ఉండాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, డిపిఓ యాదగిరి, డి ఆర్ డి ఏ పి డి వి వి అప్పారావు, లీడ్ బ్యాంక్ మేనేజర్, ట్రైనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు..

కొల్చారం,డిసెంబర్06( అక్షర కలం):-

కొల్చారం మండలం చిన్న ఘనపూర్ శనివారం లిబర్టీ యూత్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందరరేగా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందరరేగా లిబర్టీ యూత్ సభ్యులు మాట్లాడుతూ దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి గొప్ప మహెూన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మహిళలకు సమాన హక్కులు కల్పించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం ప్రకారం 18 సంవత్సరాల నిండి ఉన్న వారికి ఓటు హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి ఆయన ఆశ సాధనకు ప్రతి ఒక్కరూ క ృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో లిబర్టీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# మానే గెలుపు కోరుతూ ఎమ్మెల్సీ ప్రచారం



అక్షర కలం/భద్రాచలం

భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం,గోండ్వాన దండకారణ్యం పార్టీ, ఆదివాసి జేఏసీ మద్దతుతో బిఆర్ఎస్ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ, ఈ కూటమి వార్డు సభ్యుల విజయాలను కోరుతూ పట్టణంలోని వార్డులో ఎమ్మెల్సీ తాత మధు శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ.. భద్రాచలం గ్రామ సర్పంచిగా అన్ని అర్హతలు ఉన్న మానే రామకృష్ణ గెలిచి తీరుతారని ఆయన జోష్యం చెప్పారు. ప్రజలకు సేవ చేసే వారిని ప్రజలు గెలిపించుకోవాలని ఎమ్మెల్సీ సూచించారు. ఆనాటి బిఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగా ఉపకరించాయో ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వ పాలన ఎంత అస్తవ్యస్తంగా ఉందో ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఈనెల పదకొండో వ తేదీన జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో బిఆర్ఎస్ కూటమిని గెలిపించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ,స్థానిక నాయకులు వార్డ్ అభ్యర్థుల పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ఏర్పాటు... ఘనంగా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి.



ఇల్లందు / అక్షర కలం.

భారత రాజ్యంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఇల్లందు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పూలదండలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగాదిండిగాల రాజేందర్ మాట్లాడుతూ భారత రాజ్యంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ ఏర్పాటుకు ఆర్టికల్ త్రీ ద్వారా సానుకూలతను ఏర్పరచిన మహానుభావులు బిఆర్ అంబేద్కర్ అని వారిని ప్రతీ భారతీయుడు గర్వంగా చెప్పుకునే నాయకుడని ప్రపంచ మేధావిగా పేరు పొందినప్పటికీ అప్పటి కాంగ్రెస్ మాత్రం అతడిని పక్కన పెట్టి ఎన్నికలలో ఓడించి కక్ష తీర్చుకుందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను ఆయన చేసిన సేవలను, ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకుపోవాలని ఆయన చరిత్రను ప్రతి ఒక్కరు చదవాలని చదివించే బాధ్యతను కుటుంబ పెద్దలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీక్స్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ రంగనాథ్,పట్టణ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీర బావు సింగ్, మండల ఉపాధ్యక్షులు దేరంగుల పోశం, ఉపేందర్, కడకంచి వీరస్వామి, లలిత్ కుమార్ పాసి, మండల పరికపల్లి రవి గౌడ్ , సుందరగిరి శ్రీను, తుంగ మహేష్, ఇమ్రాన్ పాషా సర్దార్, గౌస్మియా, సర్దార్, శ్రీకాంత్, శివ, పట్టణ నాయకురాలు మదా బి, బి.ఎస్ ఆర్, శ్రీకాంత్, హరికృష్ణ , గోల్డ్ ఇమ్రాన్, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణం ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి

అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 6 :

కొమురవెల్లి శ్రీ మల్లికార్జునస్వామి వారి కళ్యాణం ఈ నెల 14 వ తేదీన జరుగుతున్నందున కళ్యాణ ఏర్పాట్లు మరియు కళ్యాణం మొదలుకొని వచ్చే ఉగాది వరకు జరిగే జాతర ముందస్తు ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్వామి వారి కళ్యాణం జరిగే తోటబావి ప్రాంతంలో చుట్టూ బారి కేడ్లు, వీఐపి గ్యాలరీ, మీడియా గ్యాలరీ, సామాన్య భక్తులు తిలకించేలా తగిన ఏర్పాట్లు చెయ్యాలని అర్ అండ్ బి అధికారులను, కళ్యాణ



మహోత్సవానికి అంగరంగ వైభవంగా డెకరేషన్ చెయ్యాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. వాహనాల పార్కింగ్, భక్తులందరికీ సరిపోయే విధంగా స్నానపు గదులు, మరుగుదొడ్ల నిర్మించడం కోసం ప్రపోజల్ తయారీ చేసి యుద్ధ ప్రాతిపాదకన నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. చెత్త సేకరణ ఎక్కడ కూడా చెత్త చెదారం లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, దేవాలయ వర్కర్లు, పంచాయతీ వర్కర్, కాంట్రాక్టర్ వర్కర్లను ఆదేశించారు. పారిశుధ్య కార్మికుల పనితీరును పర్యవేక్షణ చేయడానికి సూపర్ వైజర్ లను పెట్టాలని ఎంపిడిఓను ఆదేశించారు.బస్టాండ్ ఆవరణ మొత్తం చెత్తా చెదారం లేకుండా శుభ్రం చెయ్యాలని దేవాలయ అధికారులను ఆదేశించారు. బస్టాండ్ లో మెయింటెన్ చేసేందుకు ఆర్టీసీ అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. గుట్టపైన కొత్తగా నిర్మాణంలో ఉన్న అతిథి గృహాలను యుద్ధ ప్రాతిపదకన పూర్తి చెయ్యాలని విద్యుత్, మిషన్ భగీరథ, సిసి



రోడ్ ప్రతిది కూడా కళ్యాణం లోపు నిర్మించాలని కాంట్రాక్టర్ మరియు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చెయ్యాలని తెలిపారు. కలెక్టర్ వెంట ఆలయ ఈఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, అర్ అండ్ బి అధికారులు, తహసిల్దార్, ఎంపిడిఓ, తదితరులు ఉన్నారు.

# సమ సమాజ నిర్మాణ దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్.- సిలివేరి సత్యనారాయణ, పరుచూరి వెంకటేశ్వర్లు.

ఇల్లందు / అక్షర కలం.

అణగారిన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన బాటలోనే తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలన సాగింది. అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ %d%మండల పార్టీ శ్రేణులు. భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ భీం రావుఅంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకొని శనివారం ఇల్లందు పట్టణంలోని జేకే బస్టాండ్ వద్ద గల భారత రాష్ట్ర సమితి ఇల్లందు నియోజకవర్గ కార్యాలయం లో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే %d% నియోజకవర్గ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ సూచన మేరకు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ %d% పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు పట్టణ సీనియర్ నాయకులు %d%11వ వార్డు మాజీ కౌన్సిలర్ జె కె శ్రీను, ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మం పాటి రేణుక, ఇల్లందు పట్టణ %d%మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు నేతలతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు.అనంతరం జేకే బస్టాండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అందించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని కొనియాడారు. తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకోవడానికి రాజ్యాంగంలో బాబాసాహెబ్ పొందుపరచిన ఆర్టికల్ 3 ఎంతగానో దోహద పడిందని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చూపిన బాటలోనే తొమ్మిదిన్నరేళ్ల



బిఆర్ఎస్ పాలన సాగిందని, రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా సామాజిక సమరస్యానికి కృషి చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. దళిత కుటుంబం నుంచి వచ్చి అణగారిన వర్గాల ప్రయోజనాలకు మద్దతు ఇవ్వడంతో భారత రాజకీయాల్లో అత్యంత ముఖ్యమైన వ్యక్తులలో ఒకరిగా అంబేద్కర్ నిలిచారంటూ తెలిపారు. ఆనాడు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆధారంగానే నేడు భారత దేశంలో రాష్ట్రాల విభజన సులభంగా జరిగిందని ఆ ప్రాతిపదికనే నేడు తెలంగాణ రాష్ట్ర స్వప్నం నెరవేరిందని అన్నారు. అందుకు కృతజ్ఞతగానే భారత రాష్ట్ర సమితి అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ తన రాజ్యాంగం ద్వారా బాటలు వేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఘనమైన కీర్తిని చాటేందుకు దేశ చరిత్రలోనే ఎక్కడా లేనివిధంగా తెలంగాణ పాలనా భవనానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం అని నామకరణం చేయడంతో పాటు ప్రపంచంలోనే అతి ఎత్తైన 121 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే నేడు మార్పు అనే పేరు ప్రకంపనలతో అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీ కనీసం అంబేద్కర్ విగ్రహానికి జయంతి రోజు వర్ధంతి రోజు నివాళులర్పించకుండా గేటుకు తాళాలు వేసి మరి అవమానించిందని,కాంగ్రెస్ పార్టీకి దళితుల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఇదేనా.??? అని ప్రశ్నించారు.ఇన్ని ప్రగల్భాలు పలుకుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భారతదేశ అత్యున్నత రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు సైతం కీర్తిస్తూ కొనియాడిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికివున్న విద్యుత్ దీపాలు ఆర్పివేసి గేట్లకు తాళాలు వేస్తారా?అని ప్రశ్నించారు. అంతేకాకుండా ప్రశ్నించే గొంతులను నొక్కి వేస్తూ ఎక్కడికక్కడ అరెస్టుల పర్వం కొనసాగిస్తూ, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కేవలం రాష్ట్రంలో అరెస్టుల పర్వాన్ని నడిపిస్తూ పోలీసులతో పరిపాలన చేపిస్తూ, ప్రజాపాలనను గాలికి వదిలేసిన కాంగ్రెస్ పార్టీ పరిపాలన అరాచక హస్త పాలన గా మారిందని, ఇది అభయ హస్తం కాదు అరాచక హస్తమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులపై ఈ విధంగానే దాడులు, నిర్బంధాలు, కేసులు చేస్తే అంతకు రెండింతలు ఉత్సాహంతో ఉవ్వెత్తున ఎగసిపడతామని, మాకు కేసులు నిర్బంధాలు కొత్తేమి కాదని ఎక్కడ వెనకడుగు వేయమని హెచ్చరించారు. పూలమాలవేసి అంజలి ఘటించిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లాల్ సింగ్, ప్రధాన కార్యదర్శి కొక్కు సరిత, ఉపాధ్యక్షురాలు కడగండ్ల నారాయణమ్మ, పింకీ లోదు, రెహనా ఇల్లందు పట్టణ మాజీ కౌన్సిలర్లు%d%పట్టణ సీనియర్ మహిళా నాయకురాళ్లు కటకం పద్మావతి, తోట లలిత శారద, కడకంచి పద్మ, చీమల సుజాత, వాంకుడోత్ తారా, మండల ఉపాధ్యక్షులు దేరంగుల పోషం, ఇల్లందు నియోజకవర్గ సోషల్ మీడియా %d% యువజన విభాగం గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, చాంద్ పాషా, నీలం రాజశేఖర్,పట్టణ నాయకులు కాటేటి రమేష్,వర రమేష్, కందాల రఘువీరారెడ్డి, బాసాని రాములు, మీర్జా బేగ్, గరికపాటి సంజీవరావు, మండల నాయకులు పూదూరి లక్ష్మీనారాయణ, గుంటేటి రామ సామి, వెన్నం కృష్ణారావు, సోహెల్ పాల్గొనడం జరిగింది.

# భర్త చెందు గెలుపుకై భార్య విస్తృత ప్రచారం

. మూడోసారి గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం

. సారపాక పంచాయతీలో జోరుగా ప్రచారం

. భర్త చందు నాయక్ కు మీ అమూల్యమైన ఓటు వేయాలని అభ్యర్థన

అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామ పంచాయతీ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. పంచాయతీలో బరిలో కొనపెని ఉండడంతో అభ్యర్థులందరూ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ ఎన్నికల్లో పాల్గొంటున్నారు. అందరికీ భిన్నంగా స్వాతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్న ధారావత్ చందు నాయక్ గెలుపు కొరకు వారి సతీమణి విజయలక్ష్మి విస్తృతంగా సారపాక పంచాయతీలో వాడవాడకి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా భర్త చందు నాయక్ గత రెండుసార్లు సారపాక పంచాయతీ సర్పంచ్ గా గెలుపొందారని ఏడు సంవత్సరాలుగా ఎన్నికలు లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మూడవసారి ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగించాలని ఇటువంటి సదవకాశాన్ని





వినియోగించుకొని ప్రజల ఆశీస్సులతో మూడోసారి సర్పంచ్ గా గెలుపొంది తీరుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అడుగడుగునా హారతులు పడుతూ మీరే కావాలి మీరే రావాలి అంటున్న సారపాక ప్రజలు. ప్రతి గ్రామంలో ఈ ఏడు సంవత్సరాలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలియజేస్తున్నారని వారి సమస్యలని గెలుపొందిన వెంటనే చందు నాయక్ పరిష్కరిస్తారని వారు ప్రజలకు హామీ ఇచ్చారు మామ ధారావత్ రాజు 20 సంవత్సరాలుగా సర్పంచ్ గా కొనసాగారని అటువంటి కుటుంబంలో నా భర్త చందు నాయక్ రెండుసార్లు సర్పంచ్ గా గెలుపొందారని మూడోసారి హ్యాట్రిక్ దిశగా అడుగులు వేస్తూ ముందుకు వెళ్తున్నారని క్రికెట్ బ్యాట్ గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరిన చందు నాయక్ సతీమణి ధారావత్ విజయలక్ష్మి ఈ కార్యక్రమంలో స్వాతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వార్డ్ నెంబర్లు చందు నాయక్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి: డిఎస్పీ రెహమాన్

కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్

అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 6 :

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చుంచుపల్లి రామాలయం నుండి బైపాస్ రోడ్డు వరకు కొత్తగూడెం సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు.పంచాయితీ ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా



వినియోగించుకునేందుకు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు డిఎస్పీ రెహమాన్ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామని అన్నారు.ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మద్యం,నగదు మరియు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం



వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో సుమారుగా అధికారులు,సిబ్బంది కలిసి మొత్తం 100 మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సబ్ డివిజన్ అధికారులంతా పాల్గొన్నారు.

# డిసెంబర్ 21న జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి.

## - ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష

నకిరేకల్ నియోజకవర్గం : అక్షర కలం (డిసెంబర్ 6)

డిసెంబర్ 21న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకునేలా, పరిష్కార మార్గం చూపాలని రామన్నపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష సమక్షంలో సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి దంతూరి సత్తయ్య తో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్జీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు, న్యాయవాదులు, సంబంధిత సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడానికి కక్షిదారులకి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వేంకటేశ్వర్లు, రామన్నపేట, వలిగొండ, ఎస్ఐ లు డి.నాగరాజు, యుగేందర్ గౌడ్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:




పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కు వేసేందుకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కమీషన్ సూచనల మేరకు ఎన్నికల విధులు నిర్వహించే



ఓటర్లకు, అత్యవసర సేవలలో పనిచేసే ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, దీనికోసం పోస్టల్ ఓటింగ్ సెంటర్/ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ సంబంధిత మండలాల ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 8న, రెండవ విడతలో పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 12న, మూడవ విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 15న ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగం వల్లే బడుగులకు న్యాయం



అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలనే పేదలకు, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని నల్లగొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత అన్నారు. శనివారం డాక్టర్ బి. అర్. అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ దగ్గర ఉన్న అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పేదలకు, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్న, వారి స్వరం బలంగా వినిపిస్తుందన్నా, వారు తగిన రక్షణ గౌరవం పొందుతున్నా.. దానికి కారణం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే అని పేర్కొన్నారు. అంబేద్కర్ అణగారిన వర్గాల్లో సాంఘిక, రాజకీయ, విద్యా చైతన్యాలను రగిలించిన స్ఫూర్తి ప్రదాత, సమసమాజ స్వాప్నికుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. కేంద్రంలోని బీజేపీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు. అందుకే ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, భారత రాజ్యాంగం రక్షించబడాలంటే దేశ ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి...

అక్షర్ కలం నాగార్జున సాగర్. ః

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి ని నాగార్జున సాగర్ నందికొండ మున్సిపాలిటీ లో షెడ్యూల్ కులాల అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వీరు హిల్ కాలనీ మెయిన్ బస్టాండులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి , మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తో కలసి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశంలో నేడు ప్రజాస్వామ్య బద్దంగా పరిపాలన సాగడానికి బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఒక ముఖ్య కారణమని , నేటితరం యువకులు, రాజకీయ నాయకులు ఆయన ఆశలను, ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లి శ్రీనివాస్, అలిపిరి శ్రీనివాస్, పి. బాబురావు గుంటి కోటేశ్వరరావు, రవీంద్ర భూపతి, వై విజయ్, ఎం.నరేందర్, బత్తుల ప్రకాష్, చిరు నాగార్జున, వీరబాబు, నకులావు, బద్రి, నక్క కిషోర్ పాల్గొన్నారు.





# పిల్లల పఠన సామర్థ్యం పెంపుకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం రెండవ దశ అమలు...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

జనవరి మొదటి వారానికి 75 శాతం పిల్లలకు వ్యాఖ్యలు చదివే సామర్థ్యం చేరుకోవాలి

టీచర్ ఫీడ్ బ్యాక్ మేరకు ప్రత్యేకంగా మేటిరియల్స్ సిద్ధం

పిల్లలకు ఫోనెటిక్స్ తో పదాలు చదవడం నేర్పించాలి

ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్






అక్షర కలం /ఖమ్మం ప్రతినిధి:

పిల్లల పఠన సామర్థ్యం పెంపుకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం రెండవ దశ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం విద్యాశాఖ అధికారులు, హెడ్మాస్టర్లు, పాఠశాల సిబ్బందితో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలుపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం మొదటి దశను విజయవంతంగా అమలు చేసిన ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి అభినందనలు తెలిపారు. రెండవ దశ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పై ఉపాధ్యాయులు అందించిన ఫీడ్ బ్యాక్ ప్రకారం కార్యచరణ సిద్ధం చేశామని అన్నారు. రెండవ దశ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో పిల్లల కోసం రెండు రకాల స్టడీ మెటీరియల్స్ సిద్ధం చేశామని, వెనుక బడిన విద్యార్దులకు బేసిక్స్ మరింత బలోపేతం చేసేలా మెటీరియల్, మంచి ప్రగతి సాధించిన విద్యార్థులకు వైవిధ్యమైన పదాలతో కూడిన మెటీరియల్ తయారు చేశామని అన్నారు.ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం ప్రారంభించిన మొదటి వారం కేవలం 11 శాతం విద్యార్థులు మాత్రమే వ్యాఖ్యాలు చదివే సామర్థ్యంతో ఉన్నారని, గత బుధవారం ఆ సంఖ్య 36 శాతానికి చేరిందని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు జీవిత కాలం ఉపయోగపడే సామర్థ్యాన్ని మనం అందిస్తున్నామని తెలిపారు.రెండవ దశ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలులో పదాలు చదివే సామర్థ్యం ఉన్న పిల్లలు వ్యాఖ్యలు చదివేలా, అక్షరాలను చదివే పిల్లలు పదాలు చదివేలా సామర్థ్య పెంపుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. జనవరి మొదటి వారం వరకు 75 శాతం విద్యార్థులకు వ్యాఖ్యలు చదివే సామర్థ్యం రావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పాఠశాలలో కొనసాగించాలని ప్రతి రోజు ఒక గంట సమయం రీడింగ్ కోసం కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. ఆంగ్ల భాష ఫోనెటిక్స్ బేసిక్ గా ఈ కార్యక్రమం డిజైన్ చేశామని, పిల్లలు బట్టీ పద్ధతులలో చదవకుండా ఆ పదాన్ని ఆ శబ్దం ఎందుకు వస్తుందో ఫోనేటిక్స్ తో నేర్చుకోవాలని అన్నారు. పిల్లలకు పదాలు చదవడం నేర్పే సమయం లో ప్రతి అక్షరం ఏ సౌండ్ చేస్తుందో తెలియ జేయాలని అన్నారు. సులువైన పదాలతో ప్రారంభించి సరళంగా ఆంగ్లం చదివే సామర్థ్యం వచ్చేలా మెటీరియల్ తయారు చేశామని కలెక్టర్ తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తూ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం సరైన ఫలితాలు అందేలా చూడాలని అన్నారు. ఉపాధ్యా యులు పిల్లల బోధన, రీడింగ్ సామర్థ్యం పెంపుపై అధికంగా దృష్టి సారించేలా చూడాలని అన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో పిల్లలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని, తరగతి గదిలోని ప్రతి విద్యార్థికి అవకాశం వచ్చేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యులర్ గా నేర్చుకున్నది రివిజన్ అయ్యేలా చూడాలని అన్నారు.పిల్లలకు ఫోనేటిక్ సౌండ్ తప్పనిసరిగా తెలిసేలా చదివించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో బెస్ట్ టీచర్స్ ఉన్నారని, మీరు కొంచెం దృష్టి సారిస్తే అద్భుతమైన ఫలితాలను సాధిస్తామని అన్నారు. ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో (అక్షరాలు, పదాలు, వ్యాఖ్యాలు) యాప్ లో అప్ డేట్ చేయాలని, ఉపాధ్యాయులు వాస్తవ పరిస్థితులను అప్ డేట్ చేయాలని, తప్పుడు రిపోర్టులను పెట్టవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో పిల్లలకు రోజు రీడింగ్ చేసే అలవాటు వచ్చిందని, ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు చాలా సంతృప్తిని కలిగించిందని అన్నారు.అనంతరం కలెక్టర్ ఉపాధ్యాయుల నుంచి ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు ద్వారా వచ్చిన ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సిఎంఓ ప్రవీణ్, కాంప్లెక్స్ హెచ్ ఎంలు, ఆర్పిలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06:

ప్రభుత్వం అందించే సంక్షేమ, అభివృద్ధి సేవలను పొందడం ప్రతి పౌరుడి హక్కు అని, ప్రజలకు ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో అవినీతి నిరోధక శాఖ డి ఎస్ పి జి మధు, ఇన్స్పెక్టర్ లు ఎం స్వామి, ఎన్ కిరణ్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 3వ తేది నుంచి 9వ తేదీ వరకు జిల్లాలో అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సేవలను పొందడం ప్రతి పౌరుడు హక్కు అని, దేశ పౌరులకు పారదర్శకంగా ప్రభుత్వ సేవలను అందించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగితే 1064 నంబర్ కు డయల్ చేసి ఫిర్యాదు చేయవచ్చుని, ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన బాణావత్ హరిశ్చంద్ర నాయక్

అక్షర కలం/భద్రాచలం

రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ భీమ్‌రావు రామ్‌జీ అంబేద్కర్ ఆరవై తొమ్మిదో వ వర్ధంతి సందర్భంగా, టీడీపీ%-%జనసేన బలపరుస్తున్న బీజేపీ కూటమి అభ్యర్థి బాణావత్ హరిశ్చంద్ర నాయక్ భద్రాచలం అంబేద్కర్ సెంటర్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,డా. అంబేద్కర్ రాజ్యాంగ దృష్టి దేశ ప్రజాస్వామ్యానికి శాశ్వత పునాది. ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా సాధికారత మార్గాలను అనుసరించటం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత. ప్రత్యేకించి దళితులు, గిరిజనులు, పేదలు అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు అంబేద్కర్ భావజాలమే మా కార్యాచరణకు మార్గదర్శకం అని తెలిపారు. అలాగే భద్రాచలంలో సామాజిక న్యాయం, విద్య, ఉపాధి అవకాశాల పెరుగుదలను లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీజేపీ%-%టీడీపీ%-%జనసేన నాయకులు కుంజా ధర్మా, తాళ్లూరి చిట్టిబాబు, అబ్బినేని శ్రీనివాస్, కుంజా సంతోష్, ముత్యాల శ్రీనివాస్, ములిశెట్టి రాంమోహన్ రావు, నిడదవోలు నాగబాబు, బండి రాంప్రసాద్ పాల్గొన్నారు.



# నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలి.

ములుగు అక్షరకలం

మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనులను పరిశీలించిన... జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మేడారం శ్రీ సారలమ్మ గద్దల పునరుద్ధరణ, జాతర అభివృద్ధి పనులను, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. శనివారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను, దేవాలయ ప్రాంగణంలోని పగిడిద్దరాజు గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను, ఆలయ ప్రాంగణ ఫ్లోరింగ్ పనులను, ప్రధాన ద్వారానికి సంబంధించిన భారీ రాతి స్తంభాలను వాటి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి



అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణీత గడువులోపు పనులను పూర్తి చేయాలని, అవసరం అయితే అదనపు సిబ్బందిని, యంత్రాలను ఉపయోగించి పనులల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. జాతర సమయంలో కోట్లాది మంది భక్తులు వనదేవతల ను దర్శించుకోవడం కోసం వస్తూ ఉంటారని, దర్శనానికి పంపే సమయం లో క్యూలైన్స్ అతి ముఖ్యమని, క్యూ లైన్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పనులను పూర్తిచేయాలని ఆదేశించారుజాతర సమీపిస్తున్న నేపథ్యంలో రహదారుల నిర్మాణం పనులలో వేగం పెంచాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశించిన గడువులోపు అన్ని పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి, పి ఆర్ ఇంజనీరింగ్ అధికారులు, గుత్తేదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నల్గొండ పట్టణంలో ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి

నివాళులర్పించిన మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి



**అక్షరకలం నల్గొండ**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతిని శనివారం నల్లగొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మర్రిగూడ బైపాస్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డితో పాటు మాజీ కౌన్సిలర్ లు బొజ్జ శంకర్, ఏర్పుల రవి, ఖయ్యూం బేగ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కత్తుల సహదేవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుమ్ముల నాగిరెడ్డి, గురుజ వెంకన్న గౌడ్, బొజ్జ గోపి, బొజ్జ లక్ష్మీనారాయణ, మాలే చంద్రారెడ్డి, బొజ్జ ఖతర్నాక్, కొప్పుల సైదులు, బొజ్జ పాండు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి



**అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 6 :**

సిద్దిపేట జిల్లాలోని మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల మండలాలలో పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లగా గుర్తించిన దౌల్తాబాద్ మండలంలో 5 గ్రామాలు, రాయపోల్ మండలంలో 3 గ్రామాల పోలింగ్ స్టేషన్లను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దౌల్తాబాద్ మండలంలో 5 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు 1.దొమ్మాట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, 2.సూరంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 3. దౌల్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, 4. ఇందుప్రియాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 5. తిరుమలాపూర్ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాల మరియు రాయపోల్ మండలంలోని 3 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు1.రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 2. అనాజిపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 3. మంతూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిపేందుకు అధికారులు పోలింగ్ స్టేషన్ లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం విద్యుత్ సరఫరా, లైట్స్ ఫాన్స్, ర్యాంపు, మరుగుదొడ్లు, పర్నిచర్, తాగునీటివసతి ప్రతిది పోలింగ్ స్టేషన్ లో ఉండాలని అధికారులను ఆదేశించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు కావున వెబ్ కాస్టింగ్ కు పెట్టేందుకు సౌకర్యంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ లో కౌంటింగ్ సెంటర్ ల ఏర్పాటు చెయ్యాలని ఆయా ఏంపిడిఓలను ఆదేశించారు.ఆయా అంగన్వాడి సెంటర్, పాఠశాలలోని విద్యార్థులతో ఆప్యాయంగా పలకరించారు. పిల్లలతో తెలుగు పద్యాలు పలికించారు. బాగా చదువుకోవాలని టిచర్ చెప్పినట్లు వినాలని పిల్లలకు సూచించారు.

## జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు




**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

బాబ్రీ మసీదు కూల్చివేత రోజైన డిసెంబర్ ఆరో తేదీని బ్లాక్ డేగా నిర్వహిస్తున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. అడిషనల్ డీసీపీ లా%డ%అర్డర్ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్, బస్టాండ్ హెూటల్స్ దేవాలయాలు, షాపింగ్ మాల్స్, రద్దీ ప్రాంతాలు, చారిత్రక కట్టడాల దగ్గర భద్రతను కట్టుదిట్టం చేశారు. బ్లాక్ డే సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా ముందస్తు తనిఖీలు చేపట్టారు. ఎలాంటి వదంతులను ప్రజలు నమ్మొద్దని సూచించారు. అనుమానిత వ్యక్తులు, సామాజిక మాధ్యమాల్లో పుకార్లు వ్యాప్తి చేసే వారిపై నిఘా పెట్టారు. శాంతిభద్రతలకు భంగం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించడానికి ముందస్తు చర్యలు తీసుకున్నారు.



# మంత్రి పొంగులేటి స్వగ్రామంలో ఏకగ్రీవం

**- పార్టీలకతీత నిర్ణయం.... కాంగ్రెస్ అభ్యర్థికే సర్వసమ్మతి**

**- నారాయణపురం సర్పంచ్‌గా గొల్లమందల వెంకటేశ్వర్లు ఖరారు**

**- మంత్రి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమన్వయంతో ఏకాభిప్రాయం**

**అక్షర కలం/ సత్తుపల్లి:**

కల్లూరు : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వగ్రామం కల్లూరు మండలం నారాయణపురం పంచాయతీలో సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా ఖరారైంది. మండల పరిధిలో మూడో విడతలో జరగాల్సిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గొల్లమందల వెంకటేశ్వర్లు మాత్రమే నామినేషన్ దాఖలు చేయడంతో పోటీ లేకుండానే ఫలితం తేలిపోయింది.

**- గ్రామ అభివృద్ధి కోసం ఏక కంఠం**

ఎస్సీ జనరల్‌కు రిజర్వ్ చేసిన ఈ స్థానానికి గ్రామాభివృద్ధి ప్రధాన ధ్యేయంగా గ్రామ పెద్దలు, యువకులు, అన్ని వర్గాల





ప్రజలు ఒకే అభిప్రాయంతో ముందుకొచ్చారు. రాజకీయాలను పక్కనబెట్టి కాంగ్రెస్ అభ్యర్థికి సర్వసభ్య మద్దతు ప్రకటించారు.

**- మంత్రి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమన్వయంతో ఏకాభిప్రాయం**

ఈ ఏకగ్రీవానికి మంత్రి సోదరుడు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. గ్రామంలోని అన్ని వర్గాల నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి అభిప్రాయ భేదాలను సర్దుబాటు చేసి ఏకాభిప్రాయాన్ని ఏర్పరిచారు. దీంతో పంచాయతీ పాలకవర్గం మొత్తం ఏకగ్రీవంగా ఏర్పడే దిశగా మార్గం సుగమమైంది.

**- మంత్రి పొంగులేటి అభినందనలు... ప్రజల్లో హర్షం**

ఏకగ్రీవంగా ఎన్నికైన వెంకటేశ్వర్లుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ప్రసాద్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపురం అభివృద్ధి పథంలో ఇది శుభ సూచికమని మంత్రి వ్యాఖ్యానించారు. స్వగ్రామం ఏకగ్రీవం కావడంతో స్థానిక ప్రజలు, కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వెల్లివిరుస్తోంది.

## మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కు అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్**




**అక్షర కలం సూర్యాపేట**

శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్లతో కలెక్టర్ వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చివరి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎలక్షన్ విధులు కేటాయించిన సిబ్బంది సర్పంచ్ వార్డు సభ్యుల స్క్రూటీని, ఉప సంహరణ అనంతరం పోలింగ్ కు సక్రమమైన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని పోలింగ్ స్టేషన్లో మౌలిక సదుపాయాలు చూసుకోవాలని అలాగే ఫెసిలిటేషన్ సెంటర్లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, మెటీరియల్ పంపిణీ, వాహనాలు ఏర్పాట్లు చేసుకోవాలని పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి స్టేజి 1 ఆర్ ఓ లు 37 ఏ రిజిస్టర్ లో సర్వీస్ ఓటర్ల వివరాలు నమోదు చేయాలని, స్టేజి 2 ఆర్ ఓ లు 37 సి రిజిస్టర్ లో ఎన్నికలలో విధులు నిర్వహించే వారి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు సంబంధిత గ్రామ పంచాయతీ లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అన్ని మౌలిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలని అలాగే పోలింగ్ తరువాత ఓట్లను కౌంటింగ్ చేయుటకు తగ్గిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిపిఓ యాదగిరి, డి ఆర్ డి ఏ పి డి వి వి అప్పారావు, డివిజనల్ పి ఓ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియన్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం....

**అక్షర కలం నల్లగొండ**




శనివారం బెంగళూరులోని మాల్ ఆఫ్ ఏసియా లో జరిగిన సైమా అవార్డ్స్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నల్లగొండ జిల్లా కు చెందిన సాక్షి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కంది భజరంగ్ ప్రసాద్ కు కర్ణాటక రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రికేహెచ్ మునియప్ప, కార్మిక శాఖ మంత్రిసంతోష్ లాట్, తమిళనాడు శివగంగ పార్లమెంట్ సభ్యుడు,కార్తీ చిదంబరం, చిత్రదుర్గ బువి మఠం సిద్ధి రామేశ్వర స్వామీజీ, చేతుల మీదుగా అవార్డు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెంగళూరు ప్రెస్ క్లబ్ కార్యదర్శి శివకుమార్ బెల్లి తట్టే, సైమా అధ్యక్షుడు ఆదినారాయణమూర్తి, జనరల్ సెక్రెటరీ ఎన్ కె స్వామి తదితరులు పాల్గొన్నారు




## ప్రతిభావంతుడైన సీనియర్ జర్నలిస్ట్ సూర్యనారాయణకు ఘన సన్మానం.

**ఇల్లందు: అక్షర కలం.**

ఇల్లందులో నాలుగు దశాబ్దాల క్రితం పత్రికా రంగంలో ప్రవేశించి, ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ ఎంతో కష్టపడి పనిచేసి, అంకితభావంతో విధులను నిర్వర్తించిన సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ ను స్థానిక 13వ నెంబర్ బస్తీలో గల 'విజ్ఞాన్ 'విద్యాసంస్థ లో శనివారం ఘనంగా సన్మానించారు. సంస్థ ప్రిన్సిపాల్ సూర్యనారాయణ ను శాలువాతో సత్కరించి, సన్మాన పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో విజ్ఞాన్ విద్యా సంస్థ కరస్పాండెంట్ జి వి. నర్సయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర గణనీయమైనదని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేసే పాత్రికేయులు అత్యంత అభినందనీయులని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందని ఆ రోజులలో ఉన్నత విద్యావంతుడైన సూర్యనారాయణ 41 సంవత్సరాల క్రితం ఇల్లెందులో జర్నలిస్టుగా పనిచేసి ప్రజల మన్ననలు, సమాజంలో గుర్తింపు పొందారని పేర్కొన్నారు. అప్పట్లో స్థానికంగా కేవలం ఐదుగురు జర్నలిస్టు ఉండేవారని వారిలో సూర్యనారాయణ తన ఆంగ్ల భాషా ప్రావీణ్యం వల్ల ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్ప్రెస్, ఉదయం, ది గార్డియన్ తదితర పత్రికల్లో అంకితభావంతో పనిచేసిన సూర్యనారాయణ ఉన్నత ప్రమాణాలు నెలకొల్పి, వృత్తినే దైవంగా భావించి, కష్టపడిపనిచేసే తత్వం తో ఇల్లందు పాత్రికేయరంగం లో ఒక ప్రత్యేక గుర్తింపును కలిగి ఉన్నారని ప్రశంసించారు. ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలపాటు జర్నలిస్ట్ గా పనిచేసిన సూర్యనారాయణ ను సన్మానించటం ఎంతో సంతోషం గా ఉందని అన్నారు. 'ప్రజా ప్రయోజనాలకై చేసే పవిత్రమైన సేవే జర్నలిజం ' అని పేర్కొన్న జోసెఫ్ పులిట్జర్ ఆదర్శాలను ఆచరణలో పెట్టిన ఉన్నత వ్యక్తిత్వం గల జర్నలిస్టుగా సూర్యనారాయణ చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఎలక్ట్రానిక్ మీడియా ఎంత అభివృద్ధిని సాధించినప్పటికి ప్రింట్ మీడియా లో వార్తపత్రికలకు ఎల్లపుడు ఆదరణ ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రజాస్వామ్యం లో అత్యంత ప్రాధాన్యత ను సంతరించుకున్న మీడియా రంగానికి రానున్న కాలంలో ఉజ్వలమైన భవిష్యత్తు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. జర్నలిజం లో పని చేసే పాత్రికేయులకు ప్రభుత్వం ప్రత్యేక ఉపాధి పథకం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో సన్మాన గ్రహీత సూర్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుగా పనిచేయడం ఎంతో అదృష్టమని, పాత్రికేయ వృత్తి అత్యంత గౌరవప్రదమైనదని,సామాజిక బాధ్యతతో కూడుకున్నదని అన్నారు. ఈ వృత్తిలో కష్టపడి పనిచేసిన తనను గుర్తించి సన్మానించినందుకు విద్యాసంస్థ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యాసంస్థ తరపున సూర్యనారాయణ కు "కలం"ల బాక్స్ ( పెన్నుల ) బహూకరించారు. ఈ సన్మానకార్యక్రమం లో ఉపాధ్యాయులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## డిజిటల్‌గా అరెస్ట్ చేస్తామనే సైబర్ నేరగాళ్ళ మాటలు నమ్మి మోసపోవద్దు: కల్లూరు ఏసీపీ

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

డిజిటల్‌గా అరెస్ట్ చేస్తామనే సైబర్ నేరగాళ్ళ మాటలు నమ్మి మోసపోవద్దని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ప్రారంభమైన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో నిర్వహిస్తున్న సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా




వైరా ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..మీ వ్యక్తిగత సమాచారాన్ని, ముఖ్యంగా పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ వివరాలు, %ఒూ%లను ఎవరితోనూ పంచుకోవద్దని అన్నారు.అపరిచిత లింక్‌లపై క్లిక్ చేయవద్దని, ఫోన్ ద్వారా వచ్చిన అటాచ్‌మెంట్‌లను తెరవవద్దని సూచించారు. డబ్బును బదిలీ చేయమని, నగదు తీసుకుని ఇవ్వమని కోరే ఎటువంటి అభ్యర్థనలను విశ్వసించవద్దని పేర్కొన్నారు. మీరు ఏదైనా మోసానికి గురైనట్లు భావిస్తే, వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955